# ట్రైనేట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01, సంచిక 16, ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు, బుధవారం ఆగస్ట్ 26, 2026, పేజీలు: 12, వెల:10రూ/-


## ప్రత్యేక వనమహోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల. ఐపీఎస్




3లో

## ప్రాజెక్టులపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం





మూసీ ఫేజ్-2కు త్వరగా టెండర్లు



మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయానికి వెంటనే టెండర్లు



కొత్వాల్‌గూడ బర్డ్ పార్క్‌కు విస్తృత ప్రచారం



ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి

టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష

మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ వేగవంతం

ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం

ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూములపై స్పష్టత

హైదరాబాద్: మూసీ ప్రాజెక్టు ఫేజ్-2కు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయానికి వెంటనే టెండర్లు పిలవాలని, కొత్వాల్‌గూడ బర్డ్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలన్నారు. ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై మున్సిపల్ కమిషనర్లు దృష్టి సారించాలని ఆదేశించారు. టీడీఆర్‌పై ప్రతివారం సమీక్ష జరగాలన్నారు. మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించాలన్నారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూములపై స్పష్టమైన విధానం ఉండాలని సీఎం సూచించారు.

- మూసీ ఫేజ్-2కు త్వరగా టెండర్లు
- మంచిరేవుల ఓంకారేశ్వర ఆలయానికి వెంటనే టెండర్లు
- కొత్వాల్‌గూడ బర్డ్ పార్క్‌కు విస్తృత ప్రచారం
- ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి
- టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష
- మూసీ ప్రాజెక్టు కోసం భూసేకరణ వేగవంతం

## విమాన పైలట్లకు ఇకపై ఏటా డోప్ టెస్టులు..!



- పైలట్లకు ఇకపై ఏటా డోప్ టెస్టులు!
- ప్రతి పైలట్‌కు ఏడాదికి ఒకసారి పరీక్ష నిర్వహించే ప్రతిపాదన
- ప్రస్తుతం 10% పైలట్లకే డోప్ టెస్టులు
- నిబంధనలను మరింత కఠినతరం చేసే దిశగా డీజీసీఏ
- విమాన భద్రతను దృష్టిలో పెట్టుకుని తుది నిర్ణయం
- ఎయిర్ ఇండియా పుకెట్--ఢిల్లీ ఘటనపైూూXదీ దర్యాప్తు
- ఘటనలో 17 మందికి గాయాలు
- పైలట్-ఇన్-కమాండ్‌కు డోప్ టెస్ట్‌లో పాజిటివ్

2లో

## బీసీల ఆత్మగౌరవ పరిరక్షకుడు చంద్రబాబు: మంత్రి అచ్చెన్నాయుడు

**బీసీలకు రాజకీయ, ఆర్థిక సాధికారత కల్పించిన ఘనత టీడీపీదే**

- అవినీతి కేసుల విచారణను కక్షసాధింపుగా చిత్రీకరించడం తగదు
- గత ప్రభుత్వంలో బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి అన్యాయం
- బీసీల హక్కుల పరిరక్షణకు చివరివరకు న్యాయపోరాటం చేస్తాం



**మంగళగిరి, ఆగస్టు 25**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల ఆత్మగౌరవ పరిరక్షకుడిగా చరిత్రలో నిలిచిపోతారని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు బలహీన వర్గాలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక అవకాశాలు కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముందుందని పేర్కొన్నారు.

పేజి 2లో u

## భారత వ్యతిరేకి మమ్దానీతో రేవంత్ భేటీ ఎందుకు?

- రేవంత్ అమెరికా పర్యటనపై కేంద్రంపై చేసిన వ్యాఖ్యలు అర్థరహితం
- కేంద్ర అనుమతి లేకుండానే అమెరికా పర్యటనకు ఏర్పాట్లు
- అర్హతలేని వ్యక్తులను కలవాలని సీఎం నిర్ణయించుకున్నారని ఆరోపణ
- విదేశాంగశాఖ అనుమతి నిరాకరణకు రాజకీయాలు ఆపాదించడం సరికాదు
- పాక్‌కు అనుకూలంగా ఉండే మమ్దానీని కలవడం ఎందుకని ప్రశ్న
- విదేశాల్లో సీఎంల భేటీలను విదేశాంగశాఖ



2లో

## బయటికొచ్చిన వీడియోలు కొన్ని మాత్రమే: జోగి రమేశ్ కోడలు మేఘన



2లో

## ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి మండిపల్లి

- 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల
- నాలుగు దశల్లో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ
- డీఎస్సీ ద్వారా 2,991 ఉపాధ్యాయ పోస్టులు
- యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**తాడేపల్లి, ఆగస్టు 25**

రాష్ట్రంలోని నిరుద్యోగ యువత కలలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాకారం చేస్తున్నారని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్--2026 విడుదలకు ప్రభుత్వం ఆమోదం తెలపడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. నాలుగు దశల్లో ఉద్యోగాల భర్తీ చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నామని, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో పలు ఉద్యోగాల నోటిఫికేషన్లు వెలువడనున్నాయని పేర్కొన్నారు.



2లో

## ఏపీ లోకాయుక్తగా జస్టిస్ మల్లిఖార్జునరావు ప్రమాణ స్వీకారం

- లోక్ భవన్ దర్బార్ హాల్ లో ఘనంగా కార్యక్రమం
- ప్రమాణం చేయించిన గవర్నర్ అబ్దుల్ నజీర్
- హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఉన్నతాధికారులు



2లో

## వెలిగొండ జలసిరులు -- అభివృద్ధికి రెక్కలు: సీఎం చంద్రబాబు

- 30 ఏళ్ల నాటి సంకల్పం నేడు సాకారం
- ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభం
- ఫేజ్-1 ద్వారా కృష్ణా జలాల విడుదల
- ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం




2లో

**అమరావతి, ఆగస్టు 25**

ఎన్నో అవాంతరాలు, సవాళ్లను అధిగమించి భగీరథ ప్రయత్నంతో వెలిగొండ ఫేజ్-1ను పూర్తి చేసి కరువు నేలకు కృష్ణమ్మ జలాలను అందించబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు.

## ద్వారకాతిరుమలలో దళిత స్మశానం కబ్జా. పట్టించుకోని పంచాయతీ ఈవో-దళితుల ఆవేదన.



ద్వారకాతిరుమల గ్రామపంచాయతీ అధికారి తీరుపై దళితులు మండిపడుతున్నారు, గ్రామంలోని ఎస్సీ హిందూ స్మశాన వాటికను కొందరు అక్రమంగా ఆక్రమించుకున్న, పంచాయితీ ఈవో మూడు నెలలుగా చోద్యం చూస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అధికారులు సర్వే చేసి మ్యాప్ తేవలసి ఉండగా కానీ ఇక్కడ దళితులే సర్వేయార్ దగ్గరికి వెళ్లి మ్యాప్ తెచ్చి పంచాయతీ సెక్రెటరీ చేతిలో పెట్టారు. అయినా ఫలితం శూన్యం ద్వారకా తిరుమల ఎస్సీ హిందూ స్మశాన వాటిక అక్రమణ వ్యవహారంలో పంచాయతీ అధికారి తీరు విచిత్రంగా ఉంది, మూడు నెలల క్రితం గ్రామ సభలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు, మండల అభివృద్ధి అధికారికి గ్రీవెన్స్ లో కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన చర్యలు లేవు చివరికి బాధితులే స్వయంగా రెవెన్యూ సర్వేయర్ ని కలిసి, స్మశాన స్థలం మ్యాప్ తీసుకొచ్చి ఈవో కి అందజేశారు.మ్యాప్ చేతికి వచ్చాక అయినా ఆక్రమణ తొలగిస్తారనుకుంటే, ఇప్పుడు కొత్త కారణం చెబుతున్నారు. పక్కస్థలం వాళ్లకి నోటీసు ఇవ్వాలి అందుకే లేటు"అంటూ కాలం గడుపుతున్నారని దళితులు ఆరోపిస్తున్నారు. నోటీసు ఇవ్వడం నిబంధన ప్రకారమే అయినా మ్యాప్ వచ్చిన తర్వాత నోటీసు ఇవ్వడానికి నెలల సమయం ఎందుకని దళితులు ప్రశ్నిస్తున్నారు, 48 గంటల్లో ఇవ్వాల్సిన నోటీసుకు వారాలు గడుపుతుండటం వెనుక ఉద్దేశం ఏమిటని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.మీరు చేయాల్సిన పని కూడా మేమే చేసి మ్యాప్ తెచ్చిచ్చాం, ఇక మీరు చేయాల్సింది నోటీసు ఇచ్చి ఆక్రమణ తొలగించడమే అది కూడా చేయకపోతే ఇంకెవరు చేయాలి. అని దళితవాడ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని నోటీసు ప్రక్రియను వేగవంతం చేసి స్మశాన భూమికి పూర్తి రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు.

# సంపాదకీయం

## బీసీల అగ్రపథం.. చంద్రబాబు సంకల్పం

'జనాభాలో ఎక్కువ సంఖ్యలో ఉన్న అణగారిన వర్గాలకు రాజ్యాధికారమే అసలైన లక్ష్యం కావాలి, అప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుంది' అని చెప్పిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాటలో నడుస్తున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. బలహీన వర్గాలకు కేవలం ఆర్థిక సాయం మాత్రమే సరిపోదని, నిర్ణయాలు తీసుకునే చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం ఉన్నప్పుడే వారి హక్కులు, రక్షణ చట్టాలు సరిగ్గా అమలవుతాయనేది ఆయన భావన. అందుకే చంద్రబాబు అధికారంలో ఉన్న ప్రతిసారీ బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ, సామాజిక ప్రాధాన్యమిస్తూ వస్తున్నారు. తాజాగా స్థానిక సంస్థల్లో బీసీలకు దూరమైన 34శాతం రిజర్వేషన్ల కల్పనకు నడుం బిగించారు. జగన్ ప్రభుత్వం కుట్రపూరిత రాజకీయాలకు స్థానిక సంస్థల్లో దూరమైన 16,800 పదవులు బీసీలకు అందజేసేలా చంద్రబాబు చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు.

ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన 1983 నుంచి నేటి వరకూ టీడీపీ ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేస్తూ వస్తున్నది. బీసీలకు రిజర్వేషన్ల ప్రక్రియలో కీలకమైన రాజకీయ విప్లవానికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీలకు 20శాతం ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లను అమలు చేశారు. ఎన్టీఆర్ అందజేసిన ప్రోత్సాహంతో దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మాజీ డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, యనమల రామకృష్ణుడు, తెలంగాణకు చెందిన దేవేందర్‌గౌడ్ సహా ఎందరో బీసీ నేతలు పాలనలో నూతన ఒరవడులు సృష్టించారు. వారే కాకుండా, స్థానిక సంస్థల్లోనూ బీసీ నాయకత్వం భళా అనిపించుకుంది.ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగుదేశం పార్టీ, ప్రభుత్వ పగ్గాలు అందుకున్న చంద్రబాబునాయుడు మొదటి నుంచి బీసీలను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తూ వస్తున్నారు. 1987లోనే ఎన్టీఆర్ బీసీలకు 27శాతం రిజర్వేషన్లు అమలు చేస్తే, చంద్రబాబు ఆ సంఖ్యను 34శాతానికి పెంచారు. ఆనాడు బీసీల రాజకీయ ప్రాధాన్యానికి తీసుకున్న నిర్ణయం మరెందరో బీసీ నేతలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యమయ్యే అవకాశం కలిగించింది. తరవాత వచ్చిన ప్రభుత్వాలు కూడా బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ వచ్చాయి. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్... నా బీసీలంటూనే విశ్వాస ఘాతుకానికి పాల్పడ్డారు. బీసీలు ఎప్పుడూ టీడీపీ పక్షమేనని వారిపై జగన్ కక్షగట్టారు. రాజకీయంగానే కాకుండా ఆర్థికంగా మేలు చేసే 'ఆదరణ' వంటి పథకాలను కూడా రద్దు చేశారు. బీసీ సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారు. ముఖ్యంగా బీసీలకు రాజకీయ అండదండలు అందజేసే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లకు 10శాతం మేర కోత పెట్టారు.ఎన్నికల సమయంలో నారా లోకేశ్ తన పాదయాత్రలో బీసీల సమస్యల పరిష్కారానికి భరోసా ఇస్తూ వచ్చారు. జగన్ అసమర్థ, కక్షపూరిత పాలనతో విసిగివేసారిన బీసీలు... చంద్రబాబునాయుడు నేతృత్వంలోని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారు. చరిత్రలో కనీవినీ ఎరుగని విజయమిచ్చారు. అధికారంలోకి వచ్చిన సీఎం చంద్రబాబు... బీసీలను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేలా నిర్ణయాలు తీసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా బడ్జెట్‌లో ఇవ్వనన్ని నిధులు కేటాయించారు. ఒకవైపు ఆర్థిక భరోసానిచ్చే పథకాలు అమలుచేస్తూనే... మరోవైపు సామాజిక రక్షణ కోసం బీసీ రక్షణ చట్టం అమలుకు సిద్ధమవుతున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల కాలంలో చరిత్రలో బీసీలు ఎరుగని పథకాలు, నిధులు సీఎం చంద్రబాబు నాయుడు అందజేశారు. బీసీలకు మొదటి బడ్జెట్‌లో రూ.39 వేల కోట్లు. రెండో బడ్జెట్‌లో రూ.47 వేల కోట్లు, మూడో బడ్జెట్‌లో రూ.51 వేల కోట్లు కేటాయించారు. చట్టసభలలో బీసీలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వ తదుపరి చర్యకు పంపించారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలో బీసీలకు 34శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. నిధుల కేటాయింపే కాదు... సంక్షేమ పథకాలను అదే స్థాయిలో అమలు చేస్తున్నారు. అధికారంలోకి రాగానే స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. గీత కార్మికులకు మద్యం షాపులు, బార్లు వంటి వాటిల్లోనూ 10శాతం మేర కేటాయించారు. మద్యం షాపుల లైసెన్స్‌లో 50శాతం రాయితీ ఇచ్చారు. వడ్డెరలకు క్వారీల కేటాయింపుల్లో 33శాతం మేర రిజర్వేషన్లు, 50శాతం మేర సినరేజీ మినహాయింపు ఇచ్చారు. చేపల వేట నిషేధకాలంలో మత్స్యకారులకు ఆర్థిక సాయం రూ.10 వేల నుంచి 20 వేలకు పెంచారు. నాయీ బ్రాహ్మణులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనం రూ.20 వేల నుంచి 25 వేలకు పెంచారు. నేతన్నలకు 200లు, 500 యూనిట్ల ఉచిత విద్యుత్, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, నేతన్నల సేవలో పథకం కింద రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు. దీపం--2 కింద 13.46 లక్షలకు పైగా బీసీ లబ్ధిదారులకు రూ.5,085.93 కోట్లు చెల్లించారు.

## బయటికొచ్చిన వీడియోలు కొన్ని మాత్రమే: జోగి రమేశ్ కోడలు మేఘన

మొదటిపేజీ తరువాయి

అమరావతి: మాజీ మంత్రి జోగి రమేశ్ తనపై చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయని ఆయన కోడలు మేఘన ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కుటుంబ కలహాలపై మాట్లాడారు. "జోగి రమేశ్ దంపతులనే సొంత అమ్మానాన్న అనుకున్నా. కానీ, కొడుకు సమస్య ఏంటో తెలిసి కూడా మా అత్తగారు పెళ్లి చేశారు. ఆమె నాకు పెట్టింది గోరుముద్దలు కాదు.. విషపు ముద్దలు. నాకు గోరు ముద్దలు తినిపించారని జోగి రమేష్ చెప్పారు.. నిజంగా ప్రేమ చూపిస్తే నాకు సమస్య వచ్చేది కాదు. భార్యాభర్తల సమస్యను పరిష్కరించకుండా వివాదం సృష్టించారు. అదనపు కట్నం తెస్తేనే నువ్వు హ్యాపీగా ఉంటావు అని మా అత్త అన్నారు. నా పుట్టింటి వారికి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు .. పూర్తిగా బిజినెస్ ఫ్యామిలీ. పెళ్లికి ముందు వాళ్లు హిందువులు అని చెప్పారు. పెళ్లి అయ్యాక తెలిసింది వాళ్లు క్రైస్తవులు అని. ఇంట్లో అసలు హిందువుల పూజలు జరిగేవి కావు. క్రైస్తవం పాటించడం తప్పుకాదు.. కానీ, దాచి పెట్టి పెళ్లి చేయడం తప్పు.

మా అత్తగారు హిందూ దేవుళ్లపై అభ్యంతరకరంగా మాట్లాడేవారు. మా అత్తింట్లో బైబిల్ చదివినా నేను పట్టించుకోలేదు. జోగి రమేశ్ వాళ్ల ఇంట్లో అసలు పూజ గదే లేదు. నా దగ్గర ఉన్న ఆధారాలు అన్నీ పోలీసులకు అందజేశా. ఎఫ్ఐఆర్‌లోని ప్రతి ఆరోపణకు నా వద్ద ఆధారాలు ఉన్నాయి. సమయం వచ్చినప్పుడు వాటిని మీ ముందు ఉంచుతాను. నన్ను ఏవిధంగా ఇబ్బందులకు గురిచేశారో బయటికి వచ్చిన వీడియోలు కొన్ని మాత్రమే. సరైన సమయంలో అన్నీ బయటపెడతా. నాకు న్యాయం కావాలని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ వద్దకు వెళ్లిన మాట వాస్తవమే. ఆయన .. నా మేలు కోరి మంచి సూచనలు చేశారు. సమస్య పరిష్కరిస్తానని చెప్పారు. మేం ఫిర్యాదు చేసేందుకు సీపీ వద్దకు వెళితే.. కేసు పెట్టవద్దని మా లాయర్‌తో మధ్యవర్తిత్వం జరిపారు. ఆ తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి వద్ద సెటిల్ చేసుకుందామని చెప్పారు. నేనున్నాను న్యాయం చేస్తా.. రాజీ చేసుకోవాలని సజ్జల సూచించారు. కాలయాపన తప్ప సమస్య పరిష్కరించేలా జోగి రమేశ్ ప్రవర్తించలేదు. వైఎస్ జగన్‌ను కూడా కలిసే ప్రయత్నం చేశాం.. కానీ, కుదరలేదు. పెళ్లయిన రెండు నెలలకే రాజీవ్ నాపై నల్ అండ్ వాయిడ్ కేసు వేశారు. పెళ్లయిన రెండు నెలలకే విడాకుల కోసం రాజీవ్ ఎందుకు వెళ్లాడు? ఆ విషయం నాకు ఆలస్యంగా తెలిసింది. విడాకుల కోసం రాజీవ్ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. నన్ను వదిలించుకునేందుకు అనేక కట్టుకథలు చెప్పారు. కుమారుడికి ట్రీట్‌మెంట్ ఇప్పిస్తామని నన్ను పుట్టింటికి వెళ్లమన్నారు. ట్రీట్‌మెంట్ పేరు చెప్పడంతో నేను అత్తింటికి చుట్టపు చూపుగా వెళ్లేదాన్ని. మా తప్పు లేకుండానే ఏడాదిన్నరగా క్షోభ అనుభవిస్తున్నాం. నాకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తా" అని మేఘన వివరించారు.

## పట్టణాభివృద్ధికి ఏపీ - యూకే కీలక ఒప్పందం

మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, యూకే ప్రతినిధి చాజ్ వాలియా ఒప్పందంపై సంతకాలు చేశారు. మంత్రి పొంగూరు నారాయణ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. అమరావతిని ప్రపంచస్థాయి స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడంలో యూకే సాంకేతిక సహకారం ఎంతో కీలకంగా నిలవనుంది.

రూ.40 వేల కోట్ల పనులకు అంతర్జాతీయ నైపుణ్యం

రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీల్లో రూ.40 వేల కోట్లతో మౌలిక వసతుల పనులు చేపడుతున్నామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆధునిక రవాణా, పర్యావరణహిత ప్రణాళికలు, ప్రాజెక్టు డిజైన్లలో యూకే నైపుణ్యాన్ని వినియోగించుకోనున్నట్లు పేర్కొన్నారు.

ప్రపంచశ్రేణి నగరంగా రాజధాని నిర్మాణం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యానికి అనుగుణంగా అమరావతిని టాప్-5 నగరాల్లో ఒకటిగా నిలిపేందుకు ఆధునిక టెక్నాలజీని వాడుతున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఏపీసీఆర్డీఏ కమిషనర్ విజయ రామరాజు, యూకే ప్రతినిధులు పాల్గొన్నారు.ం

## భారత వ్యతిరేకి మమ్దానీతో రేవంత్ భేటీ ఎందుకు?

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ: అమెరికా పర్యటన అంశంలో కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియాలో సమావేశంలో ఆయన మాట్లాడారు. "కేంద్రం అనుమతి రాకుండానే రేవంత్‌రెడ్డి ఆదరాబాదరాగా అమెరికా పర్యటన చేపట్టారు. అర్హతలేని వ్యక్తులను సీఎం తన పర్యటనలో కలవాలని నిర్ణయించుకున్నారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. యూఎస్ పర్యటనపై రేవంత్‌రెడ్డి స్పష్టమైన వివరణ ఇవ్వలేదు. విదేశాంగశాఖ అనుమతి ఇవ్వకపోవడానికి రాజకీయాలు ఆపాదించడం సరికాదు. 2005లో గుజరాత్ సీఎంగా మోదీ ఉన్నప్పుడు అమెరికా పర్యటనను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంది. గతంలో మరి కొందరు సీఎంల విదేశీ పర్యటనలకూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. సొంత పార్టీ సీఎంలకు కూడా అనుమతి ఇవ్వని సందర్భాలు ఉన్నాయి. విదేశాల్లో మన సీఎంలు ఎవరిని కలుస్తారు.. వాటితో దేశానికి ఏం ప్రయోజనం అనేది విదేశాంగశాఖ పరిశీలిస్తుంది.

మన దేశ విదేశాంగ విధానాన్ని బట్టే కేంద్రం అనుమతి ఇస్తుంది. పాక్‌కు అనుకూలంగా ఉంటూ మన దేశంపై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మమ్దానీ. భారత ప్రధాని మోదీని ఆయన గతంలో దూషించారు. న్యూయార్క్‌లో హిందువులు నిర్వహించుకునే పండుగలపై ఆంక్షలు విధించారు. అలాంటి వ్యక్తిని కలవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. భారత వ్యతిరేకితో రేవంత్ భేటీ ఎందుకు? కేవలం పరిపాలనా పరమైన కారణాలతోనే విదేశాంగశాఖ రేవంత్ పర్యటనకు అనుమతి ఇవ్వలేదు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి తన స్థాయికి తగిన వారితో చర్చించాలి. విదేశాలకు సీఎం వెళ్లకుండా కూడా పెట్టుబడులు సాధించవచ్చు. అధికారులను పంపించి కూడా పెట్టుబడులు, ఒప్పందాలు సాధించవచ్చు" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## విద్యార్థుల ఫీజు బకాయిలు చెల్లించేవరకు భాజపా పోరాటం: ఎంపీ ఈటల

ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి - భాజపా లడాయి' పేరుతో భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు. సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు. 20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రామచందర్ రావు చేస్తున్న ఈ 48 గంటల దీక్షకు బీజేపీ అండగా ఉందన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించే వరకు.. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

## మీ పోరాటానికి నా సెల్యూట్..

నీట్ ప్రశ్నాపత్రం లీకైతే ఢిల్లీ వీధుల్లో జెన్ జీ ఉద్యమాన్ని మనం చూశాం. ఆ జెన్ జీ పోరాటంతో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ పాలిటెక్నిక్ విద్యార్థులు జీవో 97 రద్దు చేయాలని పోరాటం చేస్తున్నారు. మీ పోరాటానికి నా సెల్యూట్ అన్నారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు.

రేవంత్ రెడ్డి లక్ష మంది పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడు.. ఇది ఒక మాసబ్ ట్యాంక్ పోరాటం కాదు.. ఒక కాలేజీ పోరాటం కాదు.. ఒక లక్ష మంది విద్యార్థుల పోరాటమనే విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలన్నారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు. మాసబ్ ట్యాంక్‌లో పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనకు హరీశ్ రావు మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. మొన్న ఢిల్లీలో చూశాం. నీట్ ప్రశ్నాపత్రం లీకైతే ఢిల్లీ వీధుల్లో జెన్ జీ ఉద్యమాన్ని మంన చూశాం. ఆ జెన్ జీ పోరాటంతో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చింది.. ప్రభుత్వం వెనక్కు తగ్గాల్సిన పరిస్థితి వచ్చింది. ఇప్పుడు తెలంగాణలో లక్ష మంది అదే జెన్ జీ పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటం చూస్తున్నాము. గత 20 రోజులుగా ఈ జెన్ జీ విద్యార్థులు, ఈ పాలిటెక్నిక్ విద్యార్థులు జీవో 97 రద్దు చేయాలని పోరాటం చేస్తున్నారు. మీ పోరాటానికి నా సెల్యూట్ అన్నారు.

మహబూబాబాద్‌లో ఒక విద్యార్థి పోరాటం చేస్తుంటే ఒక సీఐ అతని గొంతు పట్టి పిసుకుతున్నాడు.. ఈ విద్యార్థులు ఏమైనా టెర్రరిస్టులా..? అని నేను రేవంత్‌రెడ్డిని అడుగుతున్నా అని హరీశ్ రావు అన్నారు. మొన్న సూర్యాపేటలో ఒక పాలిటెక్నిక్ విద్యార్థిని పోలీసులు అరెస్ట్ చేస్తే.. అక్కడున్న పాలిటెక్నిక్ అమ్మాయిలంతా పోలీసులను చుట్టుముట్టి ఆ విద్యార్థిని విడిపించిన వీడియో కూడా మనం చూశాం. జెన్ జీని తక్కువ అంచనా వేయకు రేవంత్ రెడ్డి..? నరేంద్రమోదీని, కేంద్ర ప్రభుత్వాన్నే గడగడలాడించింది ఈ తరం జెన్ జీ. అని హరీశ్ రావు హితవు పలికారు. మా లక్ష మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఒక్కటై కదిలితే నువ్వు సెక్రటేరియట్‌లో అడుగుపెడుతవా..? సెప్టెంబర్ 7న అసెంబ్లీ స్టార్ట్ అయ్యేలోపు +ూ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## విమాన పైలట్లకు ఇకపై ఏటా డోప్ టెస్టులు..!

మొదటిపేజీ తరువాయి

ఇకపై ఏడాదికి ఒక్కసారైనా విమాన పైలట్లకు డోప్ టెస్టులు (ఐశీజూవ ఎవర్ం) నిర్వహించాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు (=ుఎఎశీఔ్ఞుఅ చీఙఱఅఎబ) తెలిపారు. ప్రస్తుతం మొత్తం పైలట్ల సంఖ్యలో 10 శాతం మందికి మాత్రమే డోప్ టెస్టులు నిర్వహించాలనే నిబంధన అమల్లో ఉందని చెప్పారు. ఏడాదిలో ఒకసారి ప్రతి పైలట్‌కూ పరీక్ష నిర్వహించేలా దీనిని మార్పు చేయాలనే అంశాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (ఐ+జూా) పరిశీలిస్తోందన్నారు. భద్రత, నిర్వహణపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు.

మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన ప్రస్తుత నిబంధనలను మరింత కఠినం చేసే మార్గాలపైనా డీజీసీఏ అధ్యయనం చేస్తోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా పుకెట్-ఢిల్లీ విమాన ఘటనపై మాట్లాడుతూ.. దీనిపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ూూ×దీ) దర్యాప్తు చేస్తోందన్నారు. విమానంలోని ఫ్లైట్ డేటా రికార్డర్ దర్యాప్తు సంస్థ ఆధీనంలో ఉందని పేర్కొన్నారు. త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అఖండ గోదావరికి ఘనంగా పుష్కర ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి

**మోడల్ పుష్కర పంచాయతీల రూపకల్పన**

గోదావరి పరివాహక ప్రాంతంలోని 50 గ్రామాలను మోడల్ పుష్కర పంచాయతీలుగా అభివృద్ధి చేస్తున్నారు. ఇందులో భాగంగా సీతానగరం మండలంలోని ముని కూడలిని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. కాలుష్య నివారణకు 487 గ్రీన్ ఎనర్జీ బస్సులను నడపడంతో పాటు 11 బస్‌స్టేషన్లను ఆధునీకరిస్తున్నారు.

**నదిలో పటిష్ట భద్రతా చర్యలు**

నదీ స్నానాలు చేసే భక్తుల రక్షణ కోసం 2,697 రెస్క్యూ బోట్లను సిద్ధం చేయడంతో పాటు 8,955 మంది శిక్షణ పొందిన ఈతగాళ్లను నియమిస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టింది.

అఖండ గోదావరిగా నిర్వహణ

గోదావరి జన్మస్థానం నుంచి సముద్ర సంగమం వరకు ఉపనదులు కలిసే నేపథ్యాన్ని పురస్కరించుకుని 'అఖండ గోదావరి' పేరిట పుష్కరాలు నిర్వహించే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ం

## బీసీల ఆత్మగౌరవ పరిరక్షకుడు చంద్రబాబు: మంత్రి అచ్చెన్నాయుడు

మొదటిపేజీ తరువాయి

**కక్షసాధింపు ఆరోపణలు సరికావు**

అవినీతి, అక్రమాలపై దర్యాప్తు సంస్థలు చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంటే వాటిని బీసీలపై కక్షసాధింపుగా చిత్రీకరించడం సరికాదని మంత్రి తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో బలహీన వర్గాల నాయకులపై అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన విషయాన్ని గుర్తుచేశారు.

**రిజర్వేషన్ల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం**

గత ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి తగ్గించి తీవ్ర అన్యాయం చేసిందని మంత్రి విమర్శించారు. పాత చట్టం ప్రకారమే తాము రిజర్వేషన్ల అమలుకు చర్యలు చేపడుతున్నామని, బీసీల హక్కుల కోసం చివరివరకు న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## ఏపీ లోకాయుక్తగా జస్టిస్ మల్లిఖార్జునరావు ప్రమాణ స్వీకారం

మొదటిపేజీ తరువాయి



**విజయవాడ, ఆగస్టు 25**

ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తగా నియమితులైన హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లిఖార్జునరావుతో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేయించారు. లోక్ భవన్ దర్బార్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. జిఏడి ముఖ్య కార్యదర్శి జె. శ్యామలరావు కార్యక్రమాన్ని ప్రారంభించగా, లోకాయుక్త రిజిస్ట్రార్ నియామక వారెంట్‌ను చదివి వినిపించారు. అనంతరం లోకాయుక్త జస్టిస్ మల్లిఖార్జునరావును గవర్నర్, ముఖ్యమంత్రి పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, హైకోర్టు న్యాయమూర్తులు, డిజిపి హరీష్ కుమార్ గుప్తా, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. అనంతరాము, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వెలిగొండ జలసిరులు -- అభివృద్ధికి రెక్కలు: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజల జీవితాలను మార్చేందుకు 30 ఏళ్ల క్రితం తీసుకున్న సంకల్పం నేడు నెరవేరిందని ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా 1996 మార్చి 5న తాను శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టును, మూడు దశాబ్దాల తర్వాత తన చేతుల మీదుగానే ఈ నెల 31న ప్రారంభించబోతున్నట్లు వెల్లడించారు. ఈ చారిత్రక ఘట్టంలో భాగంగా 10.7 టీఎంసీల నీటిని నల్లమల సాగర్ కు విడుదల చేయనున్నామని తెలిపారు. ఫేజ్-1 ద్వారా 1.19 లక్షల ఎకరాలకు, ఫేజ్-2 ద్వారా 3.283 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు లక్షలాది మందికి తాగునీటి సౌకర్యం కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం జిల్లాలను హార్టికల్చర్ హబ్‌గా మార్చేందుకు రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులతో త్వరలోనే పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని, ప్రతి రైతు పొలానికి నీరు, యువతకు ఉపాధి, కుటుంబాలకు భరోసా కల్పించడమే తన సంకల్పమని వివరించారు.

ఈ వార్తా కథనంలో ఖాళీలతో కలిపి మొత్తం 1,180 అక్షరాలు ఉన్నాయి. ఖాళీలు మినహాయించి చూస్తే 1,012 అక్షరాలు ఉన్నాయి.

## ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి మండిపల్లి

మొదటిపేజీ తరువాయి

జాబ్ క్యాలెండర్‌లో గ్రూప్--1, గ్రూప్--2తో పాటు పోలీసు, ఫైర్, జైళ్లు, అటవీ, పశుసంవర్ధక, ఎక్సైజ్, ఇంజినీరింగ్, విద్యుత్ తదితర శాఖల్లో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. డీఎస్సీ ద్వారా 2,991 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమై ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలు సాధించి ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని కోరారు. జాబ్ క్యాలెండర్ వివరాలను goir.ap.gov.in వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు.

# ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026



పల్నాడు జిల్లా నరసరావుపేట ఏరియా హాస్పిటల్ వద్ద ఆటో డ్రైవర్ల కోసం ఒక ప్రత్యేక ట్రాఫిక్ అవగాహన సదస్సును నిర్వహించారు. పట్టణంలో పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకొని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు.డీఎస్పీ హనుమంతరావు గారి ఆదేశాల మేరకు, ట్రాఫిక్ సీఐ లోకనాథం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా ఆటోలను క్రమపద్ధతిలో, నిర్దేశిత ప్రదేశాల్లోనే నిలపాలని డ్రైవర్లకు స్పష్టమైన సూచనలు చేశారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని, రోడ్డు భద్రతా నియమాలను తూచా తప్పకుండా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు ఈ వేదికగా హితవు పలికారు.

# సీసీటీవీతో తప్పిపోయిన బాలుడిని గుర్తించిన పోలీసులు

ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026




బాపట్ల జిల్లా ఇంకొల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆధునిక సాంకేతికత మరోసారి సత్ఫలితాలను ఇచ్చింది. ఇంకొల్లు పోలీసులు అమలు చేస్తున్న 'సీసీటీవీ 360 ప్రాజెక్ట్' సాంకేతిక సహకారంతో కనిపించకుండాపోయిన 17 ఏళ్ల బాలుడు పాలపర్తి నాగ చైతన్యను పోలీసులు సురక్షితంగా గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

పూర్తి వివరాల్లోకి వెళితే.. కళాశాలకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన బాలుడు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. బాలుడు కళాశాలకు వెళ్లకుండా ఒంగోలు వైపు వెళ్లినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలో పోలీసులు సీసీటీవీ నిఘా వ్యవస్థను ముమ్మరం చేసి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి బాలుడి ఆచూకీని పక్కాగా కనిపెట్టారు. బాపట్ల, చీరాల, పర్చూరు ప్రాంతాల పోలీసుల సమన్వయంతో బాలుడిని క్షేమంగా రక్షించి, ఎట్టకేలకు తల్లిదండ్రుల చెంతకు చేర్చడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. బాధితుల తరఫున పోలీసులు చూపిన చొరవపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి

# నేడు వైసీపీ కీలక సమావేశం.. నేతలకు జగన్ సూచనలు



ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఉదయం 11 గంటలకు అత్యంత కీలకమైన ముఖ్య నాయకుల సమావేశం ప్రారంభం కానుంది. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, ప్రజా సమస్యలపై పోరాట భవిష్యత్తు కార్యాచరణపై ఈ సమావేశంలో లోతుగా చర్చించనున్నారు.ఈ సమావేశంలో పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, సమన్వయకర్తలు, ప్రధాన కార్యదర్శులు, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు హాజరుకానున్నారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను పూర్తిగా సన్నద్ధం చేయడంపై జగన్‌మోహన్‌రెడ్డి నేతలకు దిశానిర్దేశం చేయనున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు, ప్రజలకు పార్టీ అండగా నిలిచే తీరుపై తదితర అంశాలపై ఈ భేటీలో స్పష్టమైన ప్రణాళికను ఖరారు చేయనున్నారు

# వైయస్సార్‌సిపి నాయకులను పరామర్శించిన మాజీ మంత్రి విడుదల రజిని







ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

అక్రమ కేసుల్లో అరెస్టయిన నాదెండ్ల మండలం చిరుమామిళ్ల గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు వైయస్సార్‌సీపీ నాయకుడు సింగారెడ్డి కోటిరెడ్డి(75) మరియు ఆయన సతీమణి సింగారెడ్డి లక్ష్మి(68) దంపతులను చిలకలూరిపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో మాజీ మంత్రి విడుదల రజిని పరామర్శించారు.

ఈ సందర్భంగా కోటిరెడ్డి దంపతులతో మాట్లాడి, వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఏ ఆరోపణలు మరియు కేసుల నేపథ్యంలో ఈ అరెస్టులు జరిగాయనే అంశంపై క్షేత్రస్థాయిలో పూర్తి వివరాలను సేకరించి, దీనికి సంబంధించిన వాస్తవాలను లోతుగా విచారించి ప్రజల ముందుకు తీసుకువస్తామని స్పష్టం చేశారు.

రాజకీయ కక్ష సాధింపు చర్యలకు భయపడే ప్రసక్తే లేదని, ప్రజాస్వామ్య పద్ధతిలో ఇటువంటి అణచివేత ధోరణులను, అక్రమ అరెస్టులను తీవ్రంగా ఎదుర్కొంటామని వైయస్సార్‌సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పేర్కొన్నారు.

# జగిత్యాల పట్టణ 47 వ వార్డులో మురికి నిరు చేరుతున్న పట్టించుకోని మునిసిపల్ సిబ్బంది – జనసేన పార్టీ ఆరోపణ





ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

జగిత్యాల పట్టణం జిల్లా కేంద్రమైన పట్టణములో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల 47వ వార్డులు ఇళ్లలోకి నీరు చేరుతుందని జనసేన పార్టీ కార్యకర్తలు ఆరోపించారు ఈ వార్డులో కౌన్సిలర్ ఉన్నా కానీ పట్టించుకోవడంలేదని మున్సిపల్ అధికారులు ఉన్నారే తప్ప సిబ్బంది కూడా రావడంలేదని, జనసేన కార్యకర్తలు ఆరోపిస్తున్నారు జనసేన కార్యకర్తలే అక్కడ వుశీడి ఇళ్లలోకి మురికి నీరు వస్తుందని వారు, ఇంట్లో చేరాయి వాటిని జనసేన కార్యకర్తలే శుభ్రం చేస్తున్నారని వారన్నారు ఇప్పటికైనా మునిసిపల్ సిబ్బంది కౌన్సిలర్ వచ్చి పర్యవేక్షించాలని జనసేన కార్యకర్తలు కోరారు

ఈ కార్యక్రమంలో జనసేన వీర మహిళలు రాజేశ్వరి, పావాని,పుష్పలత,జమున, మాధ ప్రత్యూష పాల్గొన్నారు

# మైతపూర్ లో మురికి కాలువల నిర్మాణం ను పాలకవర్గం సభ్యులతో కలిసి పరిశీలించిన గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్

ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మండల మహితాపూర్ గ్రామ పంచాయతీ మూడవ వార్డు లో నిర్వహించిన మురికి కాలువ ను గ్రామ పంచాయతీ పాలకవర్గం తో కలిసి గ్రామసర్పంచ్ తలారి నాగమణి రాజేష్ పరిశీలించారు. గ్రామంలో దోమల నివారణకు మురికి కాలువల పైన బ్లీచింగ్ పౌడర్ వేసి మరియు త్రాగు నీటి బావుల లో క్లోరినేషన్ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ద్వారా గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు.తీసుకుంటున్నట్లు గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ తెలిపారు గతంలో బుడగజంగల కాలనీలో సిమెంట్ రోడ్డు మరియు గ్రామంలో మహిళా సంఘం భవనం కొరకు నిధులు మంజూరు చేశారని తెలిపారు గ్రామంలో ఇంకను అర్హులైన వారందరూ చేయూత పెన్షన్ పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి దొంగప్రణయ్ రెడ్డి వార్డు సభ్యులు అనుమల్ల రమ సత్యనారాయణ తోగిటి నవీన్.బుస గంగా మల్లయ్య బూపెళ్ళి పరమేశ్వర్ కుర్మ దివాకర్ కొల్ల ప్రమీల నారాయణ సద్ది సంగీత లక్ష్మణ్ బొమ్మన లక్ష్మి బాబు లింగంపల్లి లక్ష్మణ్



# జగిత్యాలలో అంతర్ జిల్లా దొంగ అరెస్ట్.. 5 చోరీ కేసులు ఛేదించిన జగిత్యాల టౌన్ పోలీసులు.

ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

జగిత్యాల పట్టణ పోలీసులు అంతర్ జిల్లా దొంగను అరెస్ట్ చేసి ఐదు చోరీ కేసులను ఛేదించారు. మెట్ పల్లి పట్టణానికి చెందిన షేక్ సలీం అలియాస్ ఉస్మాన్‌ను విద్యానగర్ బైపాస్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో నిందితుడు జగిత్యాల పట్టణ పరిధిలో ఐదు దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు టౌన్ పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి 23 గ్రాముల బంగారు ఆభరణాలు, 50 గ్రాముల వెండి, మువ్వల హారం, చోరీకి గురైన ల్యాప్‌టాప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్ తెలిపారు. చోరీ కేసులను ఛేదించడంలో పోలీసులు సమర్థవంతంగా వ్యవహరించారని అధికారులు పేర్కొన్నారు.



# ప్రత్యేక వనమహోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల. ఐపీఎస్

ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆడెల్లి గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక వనమహోత్సవ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్. పాల్గొని మొక్కలు నాటారు.రాష్ట్రవ్యాప్తంగాపచ్చదనాన్నిపెంపొందించ డంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా 16.03 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9.06 కోట్ల మొక్కలు నాటడం జరిగింది.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ సూచించారు. మొక్కల పెంపకం ద్వారా పచ్చదనం పెరగడంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కృష్ణ, సారంగాపూర్ ఎస్ఐ శ్రీకాంత్‌తో పాటు ఫారెస్ట్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.









# రెండో శనివారం సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించరాదని ప్రయివేట్ పాఠశాలకు ఆదేశాలు జిల్లా విద్యాధికారి రాము

ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

జగిత్యాలజిల్లాలోనిప్రైవేట్అన్ఎయిడెడ్పాఠశాలలు ఇకపై సెలవు రోజుల్లో, అలాగే రెండో శనివారం రోజున తరగతులు నిర్వహించరాదని జిల్లా విద్యాశాఖాధికారి రాము స్పష్టం చేశారు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజుల్లో లేదా రెండో శనివారం తరగతులు నిర్వహిస్తేసంబంధిత పాఠశాల యాజమాన్యాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.జిల్లాలోని అన్ని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలు ప్రభుత్వనిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు.

నిబంధనలు ఉల్లంఘించి తరగతులు నిర్వహించే పాఠశాలలనుగుర్తించి,సంబంధితయాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంతో పాటు వివరాలను జిల్లా విద్యాశాఖకు నివేదించాలని మండల విద్యాశాఖ అధికారులను డీఈఓ రాము ఆదేశించారు.



PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER JAGTIAL DISTRICT
Present: Sri K.Ramu., M.A., B.Ed.,

Rc.No.5008/A1/2025 — Dated:24.08.2026

Sub: School Education – Functioning of Private un-aided schools during the public holidays and second Saturdays – Certain instructions – Issued – Reg.

Ref: This office Proc.Rc.No.5008/A1/2025, dated:05.08.2025

* * * * *

All the Correspondents/Managements of Private un-aided schools of Jagtial district are informed that, large number of students/parents/student unions are made complaints alleging that certain private schools are functioning the classes in second Saturdays and public holidays against the Government rules.

Therefore, all the Correspondents/Managements are hereby instructed to not to run the classes during the public holidays and second Saturdays and if any complaint received in future, suitable action will be initiated against the private schools Correspondents/Managements for violation of Government rules.

Further, the Mandal Educational Officers concerned are requested to look into the matter personally and take necessary action against those schools who are deviated the instructions and report to the undersigned.

Sd/-K.Ramu.,
District Educational Officer
Jagtial.

To
All the Correspondents/Managements of private schools of Jagtial district through the Mandal Educational Officers concerned.
All the Mandal Educational Officers with a request to communicate the orders to the Private Correspondents/Managements in their mandals.

SUPERINTENDENT

# విద్యార్థుల్లో క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం, సర్వతోముఖఅభివృద్ధేలక్ష్యశీ కోరికయ్ మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం ప్రార్థన ప్రారంభం

ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

జగిత్యాల జిల్లా మేడిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఏకాగ్రత, నైతిక విలువలను పెంపొందించాలనే ఉద్దేశంతో ఉదయంప్రార్థనాకార్యక్రమాన్నిప్రారంభించారు.కళాశాల ప్రిన్సిపాల్ కొంక వేణు ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం కళాశాల ప్రాంగణంలో ప్రార్థనా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులు పాటించే విధంగా కళాశాలలో కూడా ప్రతిరోజూ ఉదయం ప్రార్థన నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, ఏకాగ్రత వంటి మంచి లక్షణాలను పెంపొందించవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడి, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఉదయం ప్రార్థన విద్యార్థులను మానసికంగా ప్రశాంతంగా ఉంచడంతో పాటు, రోజువారీ విద్యాభ్యాసంపై ఏకాగ్రత పెంచేందుకు సహాయపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు గుర్రాల సాయి కృష్ణ, రాంబాబు, జ్ఞానేశ్వర్, అనీష్, రాజు, విశ్వ ప్రసాద్, నాగేశ్వరి, లక్ష్మణ్, మల్లీశ్వరి పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రార్థనా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విద్యార్థుల్లో విద్యాపరమైన ప్రతిభతో పాటు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు మరియు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.





## చిన్నతరహా పరిశ్రమలు నడుపుతున్న మహిళలను ప్రోత్సహించాలి తిప్పన్నపేటలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్న పెట్ గ్రామం లో మాజీ సర్పంచ్ రౌతు గంగాధర్ మరియు కుటుంబ సభ్యుల ద్వారా ఏర్పాటు చేసిన ఎద్దు గానుగ నూనె ను ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి చిన్న పరిశ్రమలను మహిళలను అభినందిస్తూ మునుముందు ఎన్నో పరిశ్రమలు నెలకొల్పే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు కోటీశ్వరులు కావాలని సంకల్పం మహిళా మణులు నెరవేర్చాలని ఆయన కోరారు ఈ కార్యక్రమములో మహిళలు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు

అలాగే రాయికల్ మండలం చింతలూరు గ్రామానికి చెందిన మట్టగజాం స్రవంతి- రాజు నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం ఆదివారం నిర్వహించారు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సర్పశీచ్ బనోత్ వనిత రమేష్ నాయక్ హాజరై లబ్దిదారులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తరపున శుభాకాంక్షలు తెల్పీ చీర బహుకరించారు ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదల పరమని పేర్కొంటూ పేదల కలను సహకారం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అలాగే ఎమ్మెల్యే సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు

## జగిత్యాల జిల్లాలో సాధారణ ప్రసవాలను పెంచాలి- జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి ఉప వైద్యాధికారి డా. జైపాల్ రెడ్డి

ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

జగిత్యాలలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో మాతా శిశు సంరక్షణ అధికారి డిప్యూటీ డిఎమ్ అండిచో డాక్టర్ జైపాల్ రెడ్డి. జిల్లాలోని గైనకాలజిస్ట్ లకు ప్రసూతి సేవలపై సిజెరియన్ సెక్షన్ ఆడిట్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో సిజేరియన్ సెక్షన్లు ఎక్కువ మొత్తంలో జరుగుతున్నాయని,



రాష్ట్రంలోనే జిల్లా అగ్రస్థానంలో ఉందని, వీటిని తగ్గించి సాధారణ ప్రసవాలు పెంచాలని సూచించారు. గర్భవతిగా నమోదైనప్పటినుంచి ఆశ కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు ఎర్లీ రిజిస్ట్రేషన్ క్రమం తప్పకుండా గైనకాలజిస్ట్ చేత పరీక్షలు చేయిస్తూ సాధారణ ప్రసవానికై వ్యాయామాలు చేపించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, డాక్టర్ నాగరాణి డాక్టర్ స్రవంతి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామాజీపేట పి నరసయ్య సార్ మరణించగా అతని మృతి పట్ల పలువురు సంతాపం

ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట వాసవిలు వాసవీలు వాస్తవ్యులు పి నరసయ్య సార్ ఈరోజు మరణించారు ఇతను రాయికల్లో చాలా రోజులు ఉపాధ్యాయ వృత్తి చేశారు ఇతని మరణం పట్ల సానుభూతి తెలిపిన రాయికల్ మాజీ సర్పంచ్ ఎద్దండి భూమరెడ్డి రాయికల్ మాజీ సింగల్ విండో అధ్యక్షులు గన్నవరం ప్రభాకర్, గట్టు వెంకట నర్సయ్య, లక్ష్మీనరసయ్య, రాజనర్సయ్య, కడకుశీట్ల గంగాధర్, వెంకటరమణ మెడికల్ అధినేతలు బుడికె గంగన్న,రాజశేఖర్, మైనార్టీ నాయకులు మహమ్మద్ షంషిర్ రిటైర్ ఉపాధ్యాయులు ఏ వెంకటేశ్వరరావు, రంగారావు,మదన్ మోహన్ రావు, చెరుకు మహేశ్వర్ శర్మ, గట్టు రమేష్ నర్సయ్య రాయికల్ మాజీ మున్సిపల్ కో ఆప్షన్ నెంబర్ డాక్టర్ పిప్పోజి మహేందర్ బాబు, నాగెల్లి గంగారం, దుగ్యాల విద్యాసాగర్ రావు, దుగ్యాల రాజేశ్వరరావు, కొత్తకోశీడ రవి, రాజు, జగిత్యాల జిల్లా ఇంటర్నేషనల్ ఉమెన్స్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షులు ఆడెపు రాజమౌళి సౌదీ అరేబియా రియాద్ సాట అధ్యక్షులు శ్రీనివాస్ మచ్చ సంతాపం తెలిపారు

## కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కళాశాల బయో టెక్నాలజీ విభాగంలో విస్తృత ఉపన్యాసం చర్చ

ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల స్వయంప్రతిపతి కరీంనగర్ బయోటెక్నాలజీ విభాగంలో విస్తృత ఉపన్యాసం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంటరామకృష్ణఆదేశానుసారం బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ ఆర్ శ్యామల చంద్ర మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు విస్తృత ఉపన్యాసంనిర్వహించారు.



ఈ విస్తృత ఉపన్యాసానికి ముఖ్య వక్తగా విచ్చేసిన డాక్టర్ జి కిషోర్, అసోసియేట్ ప్రొఫెసర్ బయోటెక్నాలజీ విభాగము, కాకతీయ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాల హనుమకొండ వారు విచ్చేసి కణ చక్రము మరియు కణ విభజన నియంత్రణ అనే అంశంపై కీలక ఉపన్యాసం చేశారు. తదనంతరం బయోటెక్నాలజీ విభాగాధిపతి డాక్టర్ ఆర్ శ్యామల చంద్ర, వృక్ష శాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ పడాల తిరుపతి, శ్రీమతి కందుకూరి కళాజ్యోతి, శ్రీమతి ఆసంపల్లి స్వరూప రాణి మరియు తదితర విద్యార్థులు పాల్గొని డాక్టర్ జి కిషోర్ ని ఘనంగా సత్కరించారు.

## కంటి దాన పక్షోత్సవాల్లో భాగంగా ఘనంగా అవగాహన ర్యాలీ. మరణానంతరం కంటి దానం -- మరొకరి జీవితంలో వెలుగులు నింపే మహోన్నత సేవ"

ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

కంటిదానంపట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించి, కంటి చూపు కోల్పోయిన వారికి కార్నియామార్పిడిద్వారాచూపునుఅందించేందుకుప్రజలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కంటి దాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కామారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జె. వెంకటి తెలిపారు.కంటి దాన పక్షోత్సవాల్లో భాగంగా కామారెడ్డి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నుండి కామారెడ్డి రైల్వే స్టేషన్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రభుత్వ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, ఏఎన్ఎంలు లు, ఆశా కార్యకర్తలు, ఇతర ఆరోగ్య సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

కంటి దానం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ జె. వెంకటి మాట్లాడుతూ, కంటి దానం అనేది ఒక వ్యక్తి మరణానంతరం కూడా మరొ ఇద్దరి జీవితంలో వెలుగును నింపే గొప్ప మానవతా సేవ అని అన్నారు. చూపు కోల్పోయిన కొంతమంది వ్యక్తులకు కార్నియా మార్పిడి ద్వారా దృష్టిని పునరుద్ధరించే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రజలు కంటి దానంపై ఉన్న అపోహలను తొలగించుకొని, కంటి దానం గురించి కుటుంబ సభ్యులతో ముందుగానే చర్చించుకోవాలని సూచించారు. కంటి దానం చేయాలనే సంకల్పం కుటుంబ సభ్యులకు తెలియజేయడం ఎంతో ముఖ్యమని, మరణం సంభవించినప్పుడు వెంటనే సంబంధిత కంటి బ్యాంకు లేదా అధీకృత ఆరోగ్య సంస్థకు సమాచారం అందించడం ద్వారా కంటి సేకరణకు సహకరించవచ్చని తెలిపారు.ర్యాలీ ద్వారా విస్తృత అవగాహనప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన మార్గాల మీదుగా కామారెడ్డి రైల్వే స్టేషన్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న వారు కంటి దానం ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహనా నినాదాలు చేశారు.

"కంటి దానం చేయండి -- అంధుల జీవితాల్లో వెలుగులు నింపండి"

"మరణానంతరం కంటి దానం -- మహోన్నత మానవతా సేవ""మీ కళ్లతో మరొ ఇద్దరి జీవితాలకు చూపునివ్వండి","కంటి దానం -- జీవితాంతం గుర్తుండే దానం""చూపును పంచండి --



వెలుగును పెంచండి"

అనే నినాదాలతో ప్రజలకు అవగాహన కల్పించారు.అపోహలను తొలగించాలికంటి దానం గురించిసమాజంలోఉన్నఅపోహలు,అనుమానాలను తొలగించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్ఓ తెలిపారు. కంటి దానం అనేది శాస్త్రీయంగా, వైద్యపరమైన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించే ప్రక్రియ అని పేర్కొన్నారు.కంటి దానం చేయాలనే ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ అధీకృత కంటి బ్యాంకులు మరియు సంబంధిత వైద్య సంస్థల ద్వారా సరైన సమాచారం తెలుసుకోవాలని సూచించారు. కుటుంబ సభ్యుల సహకారం, సమయానుకూల సమాచారం మరియు వైద్య సిబ్బంది సమన్వయం కంటి సేకరణలో ముఖ్యమైనవని తెలిపారు.ప్రజలకు డీఎంహెచ్ఓ పిలుపుకంటి దాన పక్షోత్సవాలను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, ప్రజల్లో శాశ్వతమైన సామాజిక చైతన్యాన్ని తీసుకువచ్చే ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని డాక్టర్ జె. వెంకటి పిలుపునిచ్చారు.ప్రతి కుటుంబం కంటి దానం గురించి తెలుసుకోవాలని, కుటుంబ సభ్యులతో చర్చించి దానంపై తమ అభిప్రాయాన్ని ముందుగానే తెలియజేయాలని కోరారు. ఒక వ్యక్తి మరణానంతరం అతని/ఆమె కళ్ల ద్వారా మరొ ఇద్దరు వ్యక్తులకు చూపు లభించే అవకాశం ఉండటం గొప్ప మానవతా విలువకు నిదర్శనమని తెలిపారు.మన జీవితం ముగిసినా... మన కళ్ల ద్వారా మరొకరి జీవితంలో వెలుగు కొనసాగవచ్చు. కంటి దానం ద్వారా మరొకరికి చూపు ప్రసాదిద్దాం." అని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు.ఆరోగ్య శాఖ సిబ్బంది భాగస్వామ్యంకంటి దాన పక్షోత్సవాల సందర్భంగా జిల్లాలోని వివిధ ఆరోగ్య సంస్థల పరిధిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, సమావేశాలు, ర్యాలీలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించి కంటి దానం



ప్రాముఖ్యతను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.

ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఇతర ఫ్రంట్‌లైన్ ఆరోగ్య సిబ్బంది ద్వారా కుటుంబ స్థాయిలో కంటి దానంపై అవగాహన కల్పించాలని సూచించారు.కంటి దానం గురించి సరైన సమాచారం ప్రతి కుటుంబానికి చేరేలా ఆరోగ్య శాఖ నిరంతరం కృషి చేస్తుందని డీఎంహెచ్ఓ తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న వారు

ఈ అవగాహన ర్యాలీలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్లు, ఇతర ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కంటి దాన పక్షోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ ర్యాలీ ద్వారా "కంటి దానం -- చూపు కోసం, మానవత్వం కోసం" అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు.

ప్రజలకు ప్రత్యేక సందేశంకంటి దానం గురించి తెలుసుకోండి -- కుటుంబ సభ్యులతో చర్చించండి -- మరణానంతరం కంటి దానానికి ముందుకు రండి.

"మీ కళ్లను దానం చేయండి...
మరొకరి జీవితంలో వెలుగులు నింపండి!"

ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీందర్ గౌడ్ ఆర్ ఎం ఓ, డాక్టర్ స్వప్న, ఆప్తాలమాలజిస్ట్, డాక్టర్ రాజు ఏవో, డాక్టర్ చందన ప్రియా, ప్రెసిడెంట్ డాక్టర్ మల్లికార్జున్,రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ రాజన్న, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ప్రదీప్ కుమార్, గంగాధర్,లింబాద్రి హరికిషన్, రవీందర్, రంజిత, మహేందర్ రెడ్డి,వేణుగోపాల్, చెలపతి, విఠల్ రావు , శ్రీనివాస్ రెడ్డి ,శ్యామల,రవి , రమణ,గణేష్ తదితరులు అలాగే వర్ద్,సఖి, ఎన్జీవో ప్రతినిధులు మొదలైన వారు పాల్గొన్నారు

## సృష్టి ఆవిర్భావంపై ఉపనిషత్తుల కాలాతీత దృక్పథం: ప్రాచీన భారతీయ తత్వంలో విజ్ఞానం

ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

భారతీయ వేదాలు, ఉపనిషత్తులు మరియు వివిధ తత్వ శాస్త్రాలు సృష్టి ఆవిర్భావంపై వేల ఏళ్ల క్రితమే అత్యంత లోతైన మరియు సూక్ష్మమైన పరిశోధనలు చేశాయి. ఆధునిక విజ్ఞాన శాస్త్రం విశ్వం పుట్టుకపై అన్వేషణలు ప్రారంభించడానికి ముందే, మన రుషులు విశ్వోద్భవ శాస్త్రంపై స్పష్టమైన తత్వచింతనను వెలువరించారు.ఐతరేయ ఉపనిషత్తు వెల్లడించే సత్యం: ఈ ఉపనిషత్తు ప్రకారం సృష్టికి పూర్వం ఈ విశ్వంలో కేవలం ఆత్మ మాత్రమే ఉండేది. మరే ఇతర వస్తువు లేదా సృష్టి లేదు. ఆ ఆత్మ చేసిన సంకల్పం నుంచే ఈ సమస్త సృష్టి ఆవిర్భవించిందనిఇందులో స్పష్టంగా పేర్కొనబడింది.తైత్తిరీయ ఉపనిషత్తు క్రమ పరిణామం: తైత్తిరీయ ఉపనిషత్తు సృష్టి క్రమాన్ని మరింత స్పష్టమైన పంచభూతాల క్రమంలో వివరిస్తుంది. బ్రహ్మం నుంచి మొదట ఆకాశం, ఆకాశం నుంచి వాయువు, వాయువు నుంచి అగ్ని, అగ్ని నుంచి నీరు,



నీటి నుంచి భూమి ఆవిర్భవించాయి. భూమి నుంచి క్రమంగా మొక్కలు, మొక్కల ద్వారా ఆహారం, ఆ ఆహారం ఆధారంగా సమస్త జీవకోటి ఉద్భవించినట్లు ఈ గ్రంథం వివరిస్తుంది. ప్రాచీన కాలంలోనే మన పూర్వీకులు భౌతిక పదార్థాలకు, జీవరాశికి మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని గుర్తించారనడానికి ఈ ఉపనిషత్తులే నిదర్శనం.

## ముగిసిన కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశం

ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) త్రిసభ్య కమిటీ సమావేశం హైదరాబాద్ జలసౌధలో జరిగింది. కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ అధ్యక్షతన జరిగిన ఈ కీలక సమావేశం ఎలాంటి స్పష్టమైన నిర్ణయం తీసుకోకుండానే వాయిదా పడింది. అయితే తిరిగి సెప్టెంబర్ 4వ తేదీన మరోసారి భేటీ కావాలని కమిటీ నిర్ణయించుకుంది.

ప్రధానంగా నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటి లభ్యత, కేటాయింపులు మరియు నీటి పంపిణీకి సంబంధించి ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చలు జరిపినట్లు సమాచారం. ఈ సమావేశానికి సంబంధించిన తదుపరి పరిణామాలు మరియు విధివిధానాలపై త్వరలోనే



స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

ఈ సమావేశంలో కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సభ్యులు, ఇంజనీరింగ్ అధికారులు మరియు సంబంధిత శాఖల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా: పిచ్చుకలపాలెంలో శ్మశాన వాటిక అభివృద్ధి పనులు ప్రారంభం

ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

పల్నాడు జిల్లా నరసరావుపేట పరిధిలోని శావల్యాపురం మండలం పిచ్చుకలపాలెం గ్రామంలో దళితుల శ్మశాన వాటిక అభివృద్ధి పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని ఈ శ్మశాన వాటిక స్థలానికి సంబంధించి గతంలో నెలకొన్న ఇబ్బందులను తొలగించేలా, ఇటీవల రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి స్పష్టమైన హద్దులను నిర్ణయించారు. అంతేకాకుండా ఆ ప్రాంతంలో అధికారిక బోర్డును కూడా ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో శ్మశాన వాటిక స్థలం పరిరక్షణకు, అభివృద్ధికి మార్గం సుగమమైంది. అధికారుల ఆదేశాల మేరకు జేసీబీ సహాయంతో ఆ భూమిని చదును చేసి, పనులను అధికారికంగా మొదలుపెట్టారు. గ్రామ ప్రజలకు ఎంతో అవసరమైన ఈ మౌలిక వసతిని రక్షించుకోవడం కోసం పిచ్చుకలపాలెం దళితులు నిరంతరం చేసిన పోరాటం, వారికి



చేదోడు వాదోడుగా నిలిచిన వివిధ ప్రజా సంఘాల కృషి, అలాగే సకాలంలో స్పందించి సహకరించిన రెవెన్యూ అధికారుల చొరవతో ఈ పనులు సాధ్యమయ్యాయి.

ఈ అభివృద్ధి కార్యక్రమంలో స్థానిక దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా: పర్చూరులో పేద విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ



ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలోని ఇంకొల్లు పాపులూరు రోడ్ లోని డిఎన్సి కాలనీలో ఉన్న ఎంపీపీ పాఠశాలలో చదువుతున్న 70 మంది విద్యార్థులకు కరి అనంతమ్మ పురమందిర అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పలకలు, నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్వలి గారు మాట్లాడుతూ, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి దాతలు మరియు కమిటీ సభ్యులు అందిస్తున్న ఈ విద్యాసామగ్రి ఎంతో ఉపయోగకరమని, విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలని కొనియాడారు. విద్యార్థులకు సకాలంలో నోటు పుస్తకాలు, పలకలు అందడం ద్వారా వారి చదువుకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.

?ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు గారు, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల జీవోపై హైకోర్టులో పిటిషన్ల కలకలం

ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనకబడిన తరగతుల రిజర్వేషన్లకు సంబంధించి ప్రభుత్వాలు జారీ చేస్తున్న ఉత్తర్వులు మరియు వాటి చట్టబద్ధతపై రాష్ట్ర హైకోర్టులో తీవ్ర చర్చలు, సవాళ్లు కొనసాగుతున్నాయి. పంచాయతీ రాజ్ సంస్థల్లో ముప్పై నాలుగు శాతం, పట్టణ స్థానిక సంస్థల్లో ముప్పై మూడు పాయింట్ ముప్పై మూడు శాతం చొప్పున బీసీ రిజర్వేషన్లను పునరుద్ధరిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు మరియు జారీ చేసిన జీవోలను సవాలు చేస్తూ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి.సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం వెలువరించిన తీర్పుల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కల్పించే మొత్తం రిజర్వేషన్లు యాభై శాతం పరిమితిని దాటకూడనే నిబంధన ఉందని పిటిషనర్లు తమ వాదనల్లో పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కటాఫ్ పరిమితులు, ట్రిపుల్ టెస్ట్ విధానం, అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై న్యాయస్థానంలో




వాదనలు జోరుగా సాగుతున్నాయి. రిజర్వేషన్ల పెంపు వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే న్యాయపరమైన చిక్కులు, వాటి ప్రభావంపై హైకోర్టులో దాఖలైన పిటిషన్లు రాజకీయంగానూ, న్యాయవర్గాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. పూర్తి వివరాలతో కూడిన నివేదికలను పరిశీలించి తదనుగుణంగా తదుపరి విచారణ జరిపేందుకు న్యాయస్థానం సిద్ధమవుతోంది.

## పత్తికొండ గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచాలి :- ఏఐటీయూసీ.



త్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

పత్తికొండ గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మిక సంఘం ఏఐటీయూసీ(అనుబధం) ఆద్వర్యంలో 25-08-2026న పత్తికొండ గ్రామ పంచాయతీ ఈవో కి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

పత్తికొండ గ్రామ పంచాయతీ లో ప్రజల ఆరోగ్యం కోసం, ఊరి పరిశుభ్రత కోసం పగలు, రాత్రి శ్రమిస్తున్నారు. గ్రామపంచాయతీ లో చాలా సంవత్సరాల నుండి ఎలక్ట్రిషన్ , వాటర్ మెన్, పారిశుద్ధ్య కార్మికులుగా పని చేయుచున్నారు. కార్మికులు చాలిచాలని వేతనాలతో నిత్యవసర ధరలు భారీగా పెరిగడం వల్ల కుటుంబాలు గడవక, పోషించుకోలేక ఆకలితో అలమటిస్తు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

1)గ్రామపంచాయతీలో పంచాయతీ కార్మికులకు నెలకు కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26వేల రూపాయలు ఇవ్వాలి.

2)పంచాయతీ కార్మికుల వేతనాలు ఒకే విడతలో చెల్లించాలని, ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలు అందేలా శాశ్వత జీవో తీసుకురావాలి.

3)కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి ఉచిత భీమ సౌకరం కల్పించాలి.

4) కార్మికులకు నెలకు మూడు సెలవులు ఇవ్వాలి.

5)గ్రామపంచాయతీలో పని చేసే కార్మికులకు ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించుకోవడానికి పక్క గృహాలను మంజూరు చేయాలి.

ఈ డిమాండ్లను గ్రామపంచాయతీ పై అధికారులు ఇప్పటికైనా స్పందించి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పత్తికొండ గ్రామపంచాయతీ ఈవో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎన్ కృష్ణయ్య, సిపిఐ మండల కార్యదర్శి యు. కారుమంచి. ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష , కార్యదర్శులు

జి.నెట్టికంఠయ్య, హెచ్.రంగన్న ఏఐటియుసి తాలూకా గౌరవఅధ్యక్షులుబి.మాదన్న.ఏఐటీయూసీగ్రామపంచాయతీ కార్మికులు , ఉచ్చిరప్ప నాగేష్, రామాంజిని,అంజి , నరసింహా, పెద్ద వీరన్న, రామచంద్ర, రంగస్వామి, బాలకృష్ణ, నాగవేణి, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మెట్టుగూడ లోనికి కింది బస్తీ నల్ల పోచమ్మ కట్ట మైసమ్మ రేణుక ఎల్లమ్మ తల్లి కి మహేందర్ యాదవ్ మరియు రాజేందర్ యాదవ్ మెట్టిగూడ దేవస్థా పత్రిక పూజ నిర్వహించారు



త్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

మెట్టుగూడ లోని కింది బస్తి నల్ల పోచమ్మ, కట్ట మైస్సమ్మ రేణుక ఎల్లమ్మ తల్లీ బోనలు మెట్టుగూడ లోని బోనాల పండగు సందర్భంగా సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ మరియు ర్యాల మహేందర్ యాదవ్ కింది బస్తి నల్ల పోచమ్మ గుడిలో కుటుంబం సభ్యులు ప్రత్యేక పూజలు చేసారు.డివిజన్ లోని పాలు కట్ట మైస్సమ్మ, రేణుక ఎల్లమ్మ, జగన్ మత దేవాలయం లో ప్రత్యేక పూజలు పాల్కొన్నారు మెట్టుగూడ ప్రజలు అందరికి బోనాల శుభాకాంక్షలు తెలిపారు.

## మెట్పల్లిలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

## ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

త్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలోని 7వ వార్డు గోసంగి సంఘ భవనంలో బీజేపీ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

ఎన్నికల సమయంలో వార్డు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రతి ఐదు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తానని ధర్మపురి స్వరూప వేణుగోపాల్ తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఇకపై ప్రతి ఐదు నెలలకు ఒకసారి వార్డు ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందుబాటులో ఉండేలా శిబిరాలను నిర్వహిస్తామని



తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, డాక్టర్ అనూప్ రావు, పుదరి అరుణ, పట్టణ అధ్యక్షులు దొనికెల నవీన్, నరేందర్ రెడ్డి, సదాశివ, మిట్టపెల్లి కృష్ణమూర్తి, జంగుల అనిల్, పాసుకంటి శ్రీను, సంకు ప్రసాద్, బోగ దత్తు, ఆనంద్, క్రాంతి, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలపై బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ఫిర్యాదు.!



త్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

జగిత్యాల మున్సిపాలిటీ సర్వే నంబర్ 138లోని 20 గుంటల స్థలంలో యాజమాన్య హక్కులు లేకుండా తప్పుడు అనుమతులతో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని రాష్ట్ర బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి కోరారు. మంగళవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ప్రజావాణిలో నోడల్ అధికారికి వినతిపత్రం సమర్పించారు. అధికారులు, కలెక్టర్‌కు లేఖలు రాసినా 10 నెలలు గడిచినా చర్యలు తీసుకోలేదన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు

## రెండేళ్ల పాలన కార్యక్రమం...

## 25.08.2026 సాయంత్రం 5:00 గంటలకు

త్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

చిలకలూరిపేట పట్టణంలోని 12వ వార్డు, తదుపరి 18వ వార్డు, 17వ వార్డు, 25వ వార్డులలో రెండేళ్ల పాలన కార్యక్రమం నిర్వహించబడును.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొననున్నారు.

కావున నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.




## ఇంటింటికి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన



త్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026





పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో "రెండేళ్ల నమ్మకంఅభివృద్ధిసంక్షేమం" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కూటమి ప్రభుత్వం డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొని, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, మాజీ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, ప్రభుత్వ అధికారులు, నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి తెలుపుతూ, కరపత్రాలు ఇచ్చి, అవగాహన కల్పించడం జరిగింది.

ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజవర్గ అబ్జర్వర్ వెంకటశివుడు, మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కంభం.మోహన్ గౌడ్, మద్దూరు సొసైటీ చైర్మన్ వాడాల జనార్దన్ రెడ్డి, నాయకులు చెల్లె.హరినాధ రెడ్డి, బండ్లమూరి వెంకటేశ్వరరావు, టిడిపి కల్చరల్ మండల అధ్యక్షుడు భావన వినోద్ కుమార్, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం బాషా, తహసిల్దార్ జి.సుభద్రమ్మ, ఇన్చార్జి ఎంపీడీవో & ఈఓఆర్డి సులోచన, విబిజి రాంజీ ఏపీవో బి.జయంతి, జెఈ- సువర్చల, ఆర్ఐ డి.ఖాజాబీ, అగ్రికల్చర్ ఏవో ఎం.వెంకట మహేశ్వర్ రెడ్డి, ఐకెపి ఏపిఎం-ఏ.ఉమామహేశ్వరి, ఐసిడిఎస్ సూపర్వైజర్, వేంపెంట టీడీపీ గ్రామ నాయకులు వై.దానమయ్య, ఆదిరెడ్డి, లెనిన్ బాబు, బాలస్వామి, చంద్రశేఖర్ గౌడ్, శంకరాములు నాయక్, సోముల నాయక్, ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మెడికల్ కౌన్సిల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న ఆశా వర్కర్లకు అండగా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్..




త్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

హైదరాబాద్ తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లోని మెడికల్ కౌన్సిల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న ఆశా వర్కర్లకు కోరుట్ల



ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అండగా నిలిచారు. ఆశా వర్కర్లతో కలిసి ధర్నాలో పాల్గొని వారి సమస్యలకు మద్దతు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడటం సరికాదన్నారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు అందించిన సేవలను ప్రభుత్వం గుర్తించి, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఆశా వర్కర్ల హక్కుల కోసం, వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే సంజయ్ స్పష్టం చేశారు.

## ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో దంచి కొట్టిన వాన

**- లోతట్టు ప్రాంతాలు జలమయం**

**- రైతులను ఆదుకున్న వర్షం**

త్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

పది రోజులుగా ఎండ వేడితో ప్రజలు ఇబ్బందుల పాలయ్యారు. ఎప్పుడు వర్షం కురుస్తుందని ఎదురు చూస్తున్నా అనదాతలకు ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షం వారికి ఉరాటం కలిగించింది.వర్షం కోసం ఎదురుచూస్తున్న అన్నదాతలకు ఆదివారం కురిసిన వర్షం పంటలకు రక్షణగా నిలిచింది. నిజాంసాగర్ ఆయకట్టు ప్రాంతంలో సాగుచేసిన వరి పంట, సోయాబీన్, మొక్కజొన్న, పెసర, పంటలకు సాగునీరు లేక అన్నదాత ఆందోళన చేస్తున్న సమయంలో వానదేవుడు



కనికరించడం రైతుల్లో ఉత్సాహాన్ని నింపింది. మరో వారం రోజుల్లో వర్షాలు లేకుంటే వర్షాధారంగా సాగు చేస్తున్న పంటలు దెబ్బ తిన పరిస్థితి నెలకొంది. ఆదివారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో దంచి కొట్టిన వాన రైతులకు ఎంతో మేలు చేసింది.

భారీవర్షాలకులోతట్టుప్రాంతాలుజలమయమయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ముఖ్యంగా బాన్సువాడ నియోజకవర్గ, బోధన్ నియోజకవర్గంలో అత్యధికంగా వరి సాగు చేశారు. జూకల్, ఎల్లారెడ్డి, గాంధారి, లింగంపేట్ కామారెడ్డి భిక్కనూర్ సదాశివ్ నగర్. ప్రాంతాల్లో సాగుచేసిన సోయాబీన్, పత్తి, మొక్కజొన్న పంటలకు ఈ వర్షం ఎంతో మేలు చేసిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నిజం సాగర్ ప్రాజెక్టులోకి నీటిమట్టం 13 టీఎంసీలకు చేరుకుంది, పోచారం ప్రాజెక్టు, కౌలాస్ ప్రాజెక్ట్, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్, కళ్యాణి ప్రాజెక్ట్ లోకి భారీగా వరద నీరు చేరుతుంది. మంజీరా, గోదావరి నదుల్లో జలకళ కనిపిస్తుంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని చెరువులు జలకలతో నిండుకుండల్లా కనిపిస్తున్నాయి. ఈ వానకాలం సీజన్ కు కావలసిన వర్షం పడడంతో పంటలకు డోకా లేదు అని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



త్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

## హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

బాన్సువాడ నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీ మంత్రి గణేష్ గ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ప్రజలే కుటుంబంగా భావిస్తూ, ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటూ, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేస్తున్న మంత్రి గణేష్ సేవా ప్రయాణం మరింత విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

పేదలు, రైతులు, యువత, మహిళలు మరియు అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న మీ సేవా భావం మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలి.

ప్రజల నమ్మకాన్ని సంపాదించుకుంటూ, బాన్సువాడ నియోజకవర్గంలో ప్రజాసేవకు మరింత బలమైన నాయకత్వాన్ని అందించాలని ఆకాంక్షిస్తున్నాను.

ఏనుగు రవీందర్ రెడ్డి గారి నమ్మకమైన అనుచరుడిగా, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న మంత్రి గణేష్ గారు రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను. ఏనుగు రవీందర్ రెడ్డి గారి ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తితో ముందుకు సాగుతూ బాన్సువాడ నియోజకవర్గ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం, మరెన్నో ఉన్నత పదవులు ఆయనకు దక్కాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.

భగవంతుడు మీకు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, విజయాలు ప్రసాదించి, ప్రజలకు మరింతసేవచేసేశక్తినిఅందించాలనికోరుకుంటున్నాను.రాజకీయ జీవితంలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి, ఏనుగు రవీందర్ రెడ్డి ఆశీస్సులతో, బాన్సువాడ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.

మంత్రి గణేష్ గారికి మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పై చలో కలెక్టరేట్.

**- కార్మికుల సమస్యల పై ప్రభుత్వం స్పందించాలి...**

**- మద్దాల ప్రభాకరరావు**

**- సీఐటీయూ జిల్లా నాయకులు**

త్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చలో కలెక్టరేట్ కు ఎర్రుపాలెం మండల కార్మికులు వెళ్తున్న సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ పాలకులు మారినా కార్మికుల సమస్యలు పరిష్కారం కావటం లేదని అవేదన వ్యాక్తం చేశారు.రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు




నర ఏండ్లు అయినప్పటికీ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ చేయలేదని మండిపడ్డారు.సమస్యల పరిష్కారానికి అనేక సార్లు విన్నవించినా ప్రస్తుతం మండల,జిల్లా కేంద్రాలలో నిరసన దీక్షలు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు.

ఇప్పటికైె రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ, వివిధ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మికుల అధ్యక్షా కార్యదర్శులు గశీతల నాగేశ్వరావు, కలపాల రవీంద్రా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గంగాపురం లక్ష్మణ్ మృతి చాలా బాధాకరం

**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు**

**- కేతావత్ భీల్యా నాయక్.**

ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

దేవరకొండ పట్టణానికి చెందిన గంగాపురం లక్ష్మణ్ మృతి చాలా బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ అన్నారు . లక్ష్మణ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు అనంతరం గంగాపురం లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఆయన వెంట పులువురు నాయకులు కేతావత్ హరిలాల్ నాయక్. యండి ఖాజా.



నేనావత్ నాగార్జున నాయక్. యండి ఫిరోజ్.చొల్లేటి మణి. మణి. తదితరులు ఉన్నారు

# పండగ సాయన్న జయంతి, వర్ధంతులకు అధికారిక గుర్తింపు కోసం కృషి చేసిన మంత్రి వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు





ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

పండగ సాయన్న జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా గుర్తిస్తూ జీవో విడుదల చేసేందుకు కృషి చేసిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి గారిని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, హైకోర్టు న్యాయవాదుల సంఘం వైస్ ప్రెసిడెంట్ DL పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నాయకులు రాష్ట్ర సచివాలయం లో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పండగ సాయన్న జయంతి, వర్ధంతులను అధికారికంగా గుర్తించాలని సీఎం రేవంత్ రెడ్డి గారికి వినతి పత్రం ఇచ్చిన ఆరు రోజులకే ప్రభుత్వం జీవో ఇవ్వడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ జీవో రావడం పట్ల మంత్రి వాకిటి శ్రీహరి కృషి మరువలేనిదని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పండగ సాయన్న చరిత్ర, సేవలను ప్రభుత్వం అధికారికంగా గుర్తించేలా చర్యలు తీసుకోవడం పట్ల ముదిరాజ్ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. DL పాండు గారి వెంట ఖమ్మం జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ ప్రెసిడెంట్ మామిడి వెంకటేశ్వర్లు, తదితర ముదిరాజ్ సంఘం నాయకులు ఉన్నారు.

# ఘనంగా బీపీ మండల్ 108వ జయంతి వేడుకలు

ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026



బీసీల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న బీసీ సమస్యయకమిటీ ఆధ్వర్యంలో బీసీల ఆరాధ్య దైవం, రెండో బీసీ కమిషన్ చైర్మన్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి, బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు జీవితాంతం పోరాడిన మహనీయుడు బిందేశ్వరి ప్రసాద్ మండల్ (బి.పీ. మండల్) 108వ జయంతి వేడుకలను మంగళవారం గూడూరులో ఘనంగా నిర్వహించారు.

గూడూరు కార్‌స్టాండ్ వద్ద ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాల సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో బి.పీ. మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బీసీల సామాజిక, రాజకీయ, విద్యా, ఆర్థిక హక్కుల కోసం మండల్ చేసిన కృషిని ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు మండల్ చేసిన పోరాటం దేశవ్యాప్తంగా సామాజిక న్యాయ సాధనకు మార్గదర్శకంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, బహుజన వర్గాలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమానికి గూడూరు నియోజకవర్గంలోని బీసీ సంఘాల నాయకులు, బహుజన సంఘాల ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు, మేధావులు, అభ్యుదయవాదులు, పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొని బి.పీ. మండల్ చిత్రపటానికి నివాళులర్పించారు.

కార్యక్రమంలో శ్రీ మహాత్మా జ్యోతిరావు పూలే వాషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ ఎల్.వీ. సుబ్బయ్య, గౌడ సంఘం నాయకులు నాసిన భాస్కర్ గౌడ్, జి. వెంకటేశ్వరరాజు, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు యాల్లపల్లి శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పొల్లేపల్లి రమణరావు, చిల్లకూరు వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కాలువల వెంట ఈత మొ క్కలు నాటిన అధి కారులు







ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సింగభూపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువు రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్‌కు ఇరువైపులా ఈత మొక్కలను నాటారు.

ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, కొత్తగూడెం ఆధ్వర్యంలోఈత మొక్కలను అందజేయగా, అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సుజాతనగర్ మండల ఎండీవో, ఎంపీడీవో, సింగభూపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి, టీఏ, ఎఫ్ఎ లతో పాటు సుజాతనగర్ మండలసర్పంచుల సంఘం అధ్యక్షులు, సింగభూపాలెం సర్పంచ్ కిన్నెర వెంకన్న, పాత అంజనాపురం సర్పంచ్ ఎట్టి నిర్మల, సింగభూపాలెం ఉప సర్పంచ్ గోరింట్ల ధర్మరాజు పాల్గొన్నారు.

అలాగే సుజాతనగర్ మండల కాంగ్రెస్ నాయకులు చిమట నాగేశ్వరరావు, మెట్టెల సైదుబాబు, బైరు సాంబయ్య, గ్రామ పెద్దలు పొదిల శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. చెరువు కాలువల వెంట పెద్దఎత్తున ఈత మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటుగ్రామీణప్రాంతాల్లో పచ్చదనం పెంపొందుతుందని వారు పేర్కొన్నారు

# స్వయం సహాయక బృందాల సభ్యులు అన్ని రంగాలలో ముందుండాలి

ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

మహిళా సంఘాలు, ఆర్థిక పురోగతికి ప్రత్యామ్నాయ నూతన ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రత్యేక చర్యలు : జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా సంఘాల సభ్యులు, రైతులు ఉద్యానవన సాంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను ఎంచుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరిశ్రమల శాఖ, ఉద్యానవన శాఖ, బ్యాంకింగ్ సెక్టార్లతో కలిసి మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు అవగాహన కార్యక్రమాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ

ప్రతి గ్రామంలోనూ రైతులు, మహిళా సంఘాలకు ఆయిల్ పామ్ సాగుపై సమగ్ర అవగాహన కల్పించాలి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి, స్థిరమైన రాబడినిచ్చే ఆయిల్ పామ్ లాభదాయకమైన పంటగా మారనుందని తెలిపారు. సాంప్రదాయ పంటల స్థానంలో డిమాండ్ ఉన్న వాణిజ్య పంటలు, కూరగాయలు, పండ్లు, పువ్వుల, ముల్బరీ (పట్టుసాగు) వంటి హార్టికల్చర్ పంటల వైపు మళ్లడం ద్వారా రైతులకు, మహిళలకు అధిక ఆదాయం లభిస్తుందన్నారు.

మహిళా సంఘాల సభ్యులు అదనపు ఆదాయం కోసం పుట్టగొడుగుల పెంపకం, తేనెటీగల పెంపకం వంటి ఆధునిక వ్యాపార/ఉపాధి అవకాశాలను చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ప్రచార కార్యక్రమాల ద్వారా సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు ప్రాచుర్యంలోకి తెచ్చి, గ్రామీణాభివృద్ధికి బాటలు వేయాలని,

స్వయం సహాయక సంఘాల సభ్యులు వాణిజ్య, పారిశ్రామిక కార్యకలాపాలు మరియు వాణిజ్య పంటల వైపు అడుగులు వేయాలి

మహిళా సంఘాల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందన్నారు,

జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు వాణిజ్య కార్యకలాపాలు, పారిశ్రామిక కార్యకలాపాలు మరియు వాణిజ్య పంటల సాగుపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

పిడి -డి ఆర్ డి ఏ,జి ఎం -,డి ఐ సి జిల్లా



ఉద్యానవన శాఖ అధికారి, ఎల్ డి ఎం , నాబార్డ్ అధికారులు హాజరై మహిళా సంఘాల సభ్యులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

మహిళలు ఇప్పటికే స్వయం సహాయక సంఘాల ద్వారా పొదుపు, రుణాల వినియోగం, చిన్న వ్యాపారాల నిర్వహణలో మంచి అనుభవాన్ని సాధించారని తెలిపారు. ఇకపై సంప్రదాయ చిన్న వ్యాపారాలకు పరిమితం కాకుండా వాణిజ్య కార్యకలాపాలు, సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రాసెసింగ్ యూనిట్లు, సేవా రంగం వంటి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.

మహిళా సంఘాలు సమూహంగా ముందుకు వచ్చి ఆహార ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మిల్లింగ్, పశుపోషణ, పాల ఉత్పత్తులు, హస్తకళలు, వస్త్ర తయారీ, ఇతర సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చని అధికారులు వివరించారు. ఇందుకు ప్రభుత్వం, బ్యాంకులు, నాబార్డ్ మరియు సంబంధిత శాఖల ద్వారా అందుబాటులో ఉన్న రుణాలు, సబ్సిడీలు, శిక్షణ మరియు ఇతర ప్రోత్సాహక పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, హాస్పటల్ సెక్టార్లో ఉపాధి అవకాశాలు, నూతనంగా మార్కెట్లో వచ్చే కొత్త వ్యాపారాలు చేయాలని సూచించారు.

అలాగే రైతులు సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వాణిజ్య పంటలు, ఉద్యాన పంటలు, కూరగాయలు, పండ్లు, సుగంధ ద్రవ్యాలు మరియు ఇతర అధిక విలువ కలిగిన పంటల సాగుపై దృష్టి పెట్టాలని తెలిపారు. మార్కెట్ అవసరాలను ముందుగానే తెలుసుకుని పంటల ఎంపిక,ఉత్పత్తి, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్‌ను సమన్వయంతో చేపట్టడం ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని వివరించారు.

జి ఎం డి ఐ సి ఆధ్వర్యంలో పారిశ్రామిక యూనిట్ల



స్థాపనకు సంబంధించిన ప్రాజెక్టు తయారీ, రుణ సౌకర్యాలు,ప్రభుత్వప్రోత్సాహకాలు మరియు అవసర మైనమార్గదర్శకత్వంపైఅవగాహనకల్పించారు.

ఎల్ డి ఎం మరియు నాబార్డ్ అధికారులు బ్యాంకు రుణాలు, క్రెడిట్ సౌకర్యాలు, ఆర్థిక నిర్వహణ మరియు సంఘాల ద్వారా చేపట్టగల

కార్యకలాపాలపై వివరించారు. ఉద్యానవన శాఖ అధికారులు వాణిజ్య మరియు ఉద్యాన పంటల సాగు, సాంకేతికత, మార్కెటింగ్ అవకాశాలపై సూచనలు అందించారు.

మహిళలు “పొదుపు నుంచి పెట్టుబడి వైపు, చిన్న వ్యాపారం నుంచి పెద్ద వ్యాపారం వైపు” ముందుకు సాగుతూ కుటుంబ ఆదాయాన్ని పెంచడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలను సృష్టించాలని అధికారులు పిలుపునిచ్చారు.

మార్కెట్లో డిమాండ్ ఉన్న నూతన వ్యాపారాలు నడుస్తున్న వ్యాపారాల గురించి వచ్చిన మహిళా సంఘాల సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా తెలియపరచి తగు సూచనలు సలహాలు జారీ చేశారు.

మష్రూమ్ తయారీ పరిశ్రమ ఏర్పాటుకు సహకారం అందించాలని దంతాలపల్లి మహిళా సంఘాల సభ్యులు కోరగా అందుకు తీసుకోవలసిన చర్యల గురించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, ఉద్యాన వన శాఖ అధికారి . జి.మరియన్నా, లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి, నాబార్డ్ జీఎం, డిపిఎం శ్రీకాంత్, మహిళా సంఘాల ప్రతినిధులు స్వరూప, సంబంధిత శాఖల అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూసేకరణ, ఆర్అండ్ఆర్ సమస్యలను పరిష్కరించాలి.

## రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి





ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి నిర్దేశిత ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పునరావాసం పునరావాస పునరుద్ధరణ (ఆర్ అండ్ ఆర్), అటవీ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్ భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ సమస్యలపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

మహబూబాబాద్ కలెక్టరేట్ వి.సి హాలు నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ , రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్ కుమార్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆమోదంతో ఇటీవల సుమారు రూ. 2,800 కోట్ల నిధులు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే రూ. 1,080 కోట్లు జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరాయని, అవసరమైతే మరో రూ.6 వేల కోట్లను ఒకేసారి విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు...రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల పూర్తి చేసి, నిర్దేశిత ఆయకట్టుకు సాగునీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.

ప్రాజెక్టుల వారీగా అవసరమైన భూసేకరణ, పెండింగ్‌లో ఉన్న ఆర్అండ్ఆర్ చెల్లింపులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు.

భూసేకరణను చీఫ్ ఇంజినీర్లు ఒక సవాల్‌గా తీసుకుని యుద్ధప్రాతిపదికన పనిచేయాలని మంత్రి సూచించారు. రెవెన్యూ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.

భూసేకరణ, ఆర్అండ్ఆర్‌కు సంబంధించిన టోకెన్లను త్వరితగతిన క్లియర్ చేయడంతో పాటు పెండింగ్ అవార్డులను వీలైనంత త్వరగా పాస్ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ల పీడీ ఖాతాలకు చేరిన నిధులు అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయమైన పరిహారం అందించి భూమిని సకాలంలో సేకరించాలని మంత్రి సూచించారు. భూసేకరణ ప్రక్రియలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి స్థానిక సమస్యలను పరిష్కరించాలన్నారు.

సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల్లో ఎలాంటి అవరోధాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, అవసరమైన అంశాలను తన దృష్టికి నేరుగా తీసుకొని రావాలని కలెక్టర్లకు మంత్రి తెలిపారు. కలెక్టర్లు నీటిపారుదల శాఖ కార్యదర్శితో నిరంతరం సమన్వయంచేసుకుంటూసమస్యలనుపరిష్కరించాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎం ఎ ఫిరోజ్, సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమాల అడ్డుకట్టకే డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.

**- చింతపల్లి మండలం కురుమేడు గ్రామంలో డిజిటల్ స్మార్ట్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు జటావత్ హరి నాయక్.**

ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, పటిష్టంగా తీర్చిదిద్దడంతో పాటు అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందించాలనే లక్ష్యంతో డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు జటావత్ హరి నాయక్ అన్నారు అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు

ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే చేరేలా స్మార్ట్ రేషన్ కార్డుల విధానాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్



కార్డుల ద్వారా రేషన్ పంపిణీలో పారదర్శకత పెరగడంతో పాటు అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని తెలిపారు. ప్రతి స్మార్ట్ రేషన్ కార్డుపై క్యూఆర్ కోడ్ ఉంటుందని, దానిని స్కాన్ చేయడం ద్వారా కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను డిజిటల్ విధానంలో తెలుసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడ ఉన్నా రేషన్ సరుకులు పొందేలా పోర్టబిలిటీ సౌకర్యం కల్పించామని, పేదలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డు రద్దు కాదని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక కురుమేడు సర్పంచ్ కంబాలపల్లి చెన్నమ్మ లాలయ్య. మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం. మాజీ సర్పంచులు గౌని జంగయ్య గౌడ్ రాటకొండ నరేంద్ర ప్రసాద్. కురుమేడు గ్రామ శాఖ అధ్యక్షులు బుర్రి కృష్ణయ్య. వార్డు సభ్యులు. జిపిఓ రమేష్ రెడ్డి. గ్రామ పెద్దలు రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానజ్యోతి శిక్షణతో అంగన్వాడీల అభివృద్ధి

ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధితో పాటు కార్యకర్తలు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని రంగంపేట సమగ్ర శిశు అభివృద్ధి సేవా కేంద్ర ప్రాజెక్టు అధికారిణి కే. కృష్ణవేణి సూచించారు.మంగళవారం రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాల పర్యవేక్షకులు రమణాంజలి, నందీశ్వరి పర్యవేక్షణలో నిర్వహించిన ఆరు రోజుల జ్ఞానజ్యోతి శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

అంగన్వాడీ కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు చిన్నారులకు ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబోధన అందించేలా శిక్షణలో నేర్చుకున్న అంశాలను చిత్తశుద్ధితో అమలు చేయాలని కోరారు.

కార్యకర్తలు వృత్తి నైపుణ్యంతో పాటు తమ



విద్యార్హతలను పెంపొందించుకునేందుకు చైతన్యవంతులుకావాలనిపాఠశాలప్రధానోపాధ్యాయుడు వి. పార్థసారథి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులను చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు.ఆరు రోజుల శిక్షణలో



బోధించిన అంశాలను డీఆర్పీలు ఏ.వీ.వీ. సత్యనారాయణ, కే. రాంబాబు సమీక్షించి కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఆధునిక విద్యా విధానానికి అనుగుణంగా వివిధ అంశాలపై శిక్షణ అందించిన డీఆర్పీలు, పర్యవేక్షకులకు అంగన్వాడీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

# హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 25 : శ్రీ త్యాగరాయగానసభ లో మినీ హాల్స్ జరిగిన సంగీతప్రజలకు అందుబాటులో యునాని వైద్య సేవలు డాక్టర్ జోత్స్నా దేవి

ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

పెంట్లవెల్లిమండలకేంద్రంలోనిపాత గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజలకు యునాని వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని యునాని వైద్యురాలు డాక్టర్ జోత్స్నా దేవి తెలిపారు.యునాని వైద్యం సంప్రదాయ వైద్య విధానాల్లో ఒకటని, పలు రకాల ఆరోగ్య సమస్యలకువైద్యులపర్యవేక్షణలో చికిత్స అందించవచ్చని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా పక్షవాతం, మూత్రపిండాల్లో రాళ్లు, మహిళలకు సంబంధించిన కొన్ని ఆరోగ్య సమస్యలు, బొల్లి, వివిధ చర్మ వ్యాధులు తదితర సమస్యలకు యునాని వైద్య విధానం ద్వారా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.పెంట్లవెల్లి మండల పరిధిలోని ప్రజలు ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జోత్స్నా దేవి సూచించారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా మేరకు తగిన



పరీక్షలు చేయించుకుని చికిత్స పొందాలని ఆమె కోరారు.ప్రజలకు అందుబాటులో ఉన్న యునాని వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విభావరిలు

# వనమహోత్సవం ఒక సామాజిక బాధ్యత: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్.

ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వనమహోత్సవం' కార్యక్రమంలో భాగంగా

మంగళవారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అటవీశాఖ అధికారి బి.లావణ్య తో కలిసి ఈదులపూసపల్లి లేక్ వ్యూ నేచర్ పార్క్, చెరువు ప్రాంతంలో కలిసి మొక్క నాటి, నీరు పోశారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ**

రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడానికి విస్తృతంగా మొక్కలు నాటడమే ఏకైక మార్గమని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. వనమహోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు ప్రతి శాఖకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. కేవలం మొక్కలు నాటడంతో సరిపెట్టకుండా, వాటికి ట్రీ-గార్డులు ఏర్పాటు చేసి, క్రమం తప్పకుండా నీరు పోసి కాపాడే బాధ్యతను సంబంధిత అధికారులు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రహదారుల ఇరువైపులా నాటిన మొక్కల ఎదుగుదలను ఎప్పటికప్పుడు జియో-ట్యాగింగ్ ద్వారా

పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి ప్రాంగణంలో లేదా పరిసరాల్లో కనీసం ఒక మొక్క



నాటి, దానిని దత్తత తీసుకున్నట్లుగా సంరక్షించాలని ప్రజలను కోరారు.పుట్టినరోజులు, పెళ్లిరోజులు వంటి శుభకార్యాల సందర్భంగా జ్ఞాపకంగా మొక్కలు నాటే సంప్రదాయాన్ని అలవాటు చేసుకోవాలని అన్నారు. అడవుల విస్తీర్ణాన్ని పెంచడం, పచ్చదనాన్ని కాపాడుకోవడం మనందరి ప్రాథమిక కర్తవ్యమని గ్రహించి ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. నాటిన ప్రతి మొక్కను కాపాడినప్పుడే వన మహోత్సవ లక్ష్యం నెరవేరుతుందని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు బాటలు వేయవచ్చని తెలిపారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, ప్రకృతిని పరిరక్షించే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని సూచించారు.

జిల్లా లక్ష్యం 43. లక్షల 51 వేలు వివిధ విభాగాలకు



చెందిన వారి వారి లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.

అనంతరం నందనవనం పార్క్ ను సందర్శించి వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఫారెస్ట్ అధికారులకు సూచి,

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు హౌసింగ్ పిడి పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఫారెస్ట్ డివిజనల్ అధికారి ఏ. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ వినోద్, ఎఫ్ ఆర్ ఓ సురేష్, మహబూబాబాద్ మునిసిపల్ చైర్పర్సన్ జ్యోతి, మహబూబాబాద్ తాహసిల్దార్ రాజేశ్వర్, స్థానిక కౌన్సిలర్, మీడియా ప్రతినిధులు, పాటశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నా సర్పంచ్ ధర్మ తేజ, ఎంపీడీవో శ్రీనిది



ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

బీర్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవం భాగంగా సర్పంచ్ ధర్మ తేజ ఎంపీడీవో శ్రీనిధి మాట్లాడుతూ.. చెట్ల పెంపకం, అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే ముఖ్యమైన కార్యక్రమం. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా, నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచడం వనమహోత్సవం ప్రధాన లక్ష్యం.

**వనమహోత్సవం ప్రాముఖ్యత**

చెట్లు మనకు ఆక్సిజన్‌ను అందించడంతో పాటు కార్బన్‌డైఆక్సైడ్‌ను గ్రహిస్తాయి. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో, వర్షపాతాన్ని ప్రభావితం చేయడంలో, భూగర్భ జలాలను సంరక్షించడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయి. అందువల్ల ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన అవసరం ఉంది.

ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనిధి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ వెంకన్న, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం శ్యామల, వైస్ చైర్మన్ రాములు,ఎంపీ ఓ మెహబూబ్, ఉప సర్పంచ్ పరమేష్, బసవరాజు పటేల్, ఆత్మ కమిటీ మెంబర్ శంకర్,వార్డు సభ్యులు,నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతి స్థాపనకు 10000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య గణేష్



ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

తిరుమలపూర్ గ్రామంలో గల పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి తిరుమలాపూర్ గ్రామస్తుల ఆహ్వానం మేరకు శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహానికి శ్రీమతి మంత్రి అంజావాగణేష్ గారు 10,000 రూపాయలుఇచ్చి దాతగా నిలిచారులి పెద్దమ్మ తల్లి కరుణ కటాక్షాలు బాన్సువాడ నియోజకవర్గం ప్రజలపై ఉండాలని మరియు తిరుమలాపూర్ గ్రామస్తులపై గ్ఉండాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి అంజవ్వ గణేష్ గారు ఆ భగవంతుని వేడుకోవడం జరిగింది

# మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి అడ్డుకుంటున్నది ఎవరు? ప్రజా ప్రతినిధులా? ప్రభుత్వమా:-డాక్టర్ షేక్ మహబూబ్ వలి

ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

మార్కాపురం పట్టణంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఒక ప్రకటన జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సైన్యంలో దేశం కోసం విశేష సేవలు అందించిన మాజీ సైనికులకు మరియు దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల కుటుంబాల కోసం గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది.భారతదేశ మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి 'జై జవాన్ జై కిసాన్' అనే నినాదాన్ని ఇచ్చి సైనికుడికి అత్యంత గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించారు.

అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో నెంబర్ ఎం.ఎస్. 1241 ప్రకారం ప్రతి ఒక్క మాజీ సైనికుడికి 175 చదరపు గజాల ఇళ్ల స్థలాలను కేటాయించాలని ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ జీవోను దృష్టిలో ఉంచుకొని మార్కాపురం జిల్లాలోని మార్కాపురం జై జవాన్ యూనియన్ కి చెందిన వందల సంఖ్యలో మాజీ సైనికులు తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని స్థానిక అధికారుల నుండి

మొదలుకొని ఉమ్మడి ప్రకాశం జిల్లా కలెక్టర్ కి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులకు, స్థానిక ఎమ్మెల్యే కి, మార్కాపురం సబ్ కలెక్టర్ కి, మార్కాపురం తహసీల్దార్ కి, నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కలెక్టర్ కి, జాయింట్ కలెక్టర్ కి మరియు ఒంగోలు జిల్లా సైనిక్ బోర్డులో అనేక సందర్భాల్లో




అర్జీలు ఇవ్వడం జరిగింది. అలాగే ఆర్డీవో ఆఫీసు ఎదురుగా మరియు మార్కాపురం కలెక్టరేట్ వద్ద అనేక శాంతియుత ధర్నాలు చేసినా ఇంతవరకు పరిష్కారం కాకపోవడం చాలా బాధాకరం.గతంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా కలెక్టర్ మాజీ సైనికులకు హౌసింగ్ బోర్డ్ ఏర్పాటు చేసుకోమని సూచించగా, మార్కాపురం జై జవాన్ యూనియన్ సభ్యులు హౌసింగ్ బోర్డును కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది.మాజీ సైనికులు కేవలం ప్రభుత్వం కల్పించిన జీవో ప్రకారం తమ ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగినా ఇంతవరకు పరిష్కారం కాకపోవడం సిగ్గుచేటు.గతంలో ఉన్న ప్రభుత్వం కానివ్వండి, ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం కానివ్వండి, ఇక్కడ ఉన్న స్థానిక నాయకులు మాజీ సైనికుల మీద దృష్టి పెట్టకపోవడం మరియు వారి సమస్యను పరిష్కరించకపోవడం బాధాకరం. దేశ రక్షణ కోసం తమ భర్తలను, తమ కొడుకులను పోగొట్టుకున్న వీరనారీమణులు మరియు వారి తల్లిదండ్రులు దాదాపు రెండు సంవత్సరాలుగా తమ హక్కుల కోసం పోరాడుతున్నా, వారి ఆవేదనను ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు గాలికి వదిలేయడం చాలా బాధాకరం.

మాజీ సైనికుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపకుండా, ప్రభుత్వం కల్పించిన జీవో ప్రకారం వారి హక్కులను వారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ దేశ సైనికులకు మరియు మాజీ సైనికుల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటుంది.స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రభుత్వ అధికారులకు దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబాల పట్ల మరియు మాజీ సైనికుల పట్ల నిజమైన ప్రేమ ఉంటే ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలి.మాజీ సైనికులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంలో కూటమి ప్రభుత్వం అడ్డుకుంటుందా? లేదా స్థానిక నాయకులు అడ్డుకుంటున్నారా? లేదా ప్రభుత్వ అధికారులు అడ్డుకుంటున్నారా? అనే గందరగోళ వాతావరణం నెలకొంది. మార్కాపురం జై జవాన్ యూనియన్ హౌసింగ్ బోర్డ్ సభ్యుల సమస్యలు ఎందుకు పరిష్కారం కావడం లేదు? పరిష్కారం కాకుండా ఎందుకు అడ్డుకుంటున్నారో తేల్చాలని మహబూబ్ వలి డిమాండ్ చేశారు.

# రాజ్యాంగ పరిరక్షణ సభకు వినుకొండ మాల మహానాడు నాయకులకు ఆహ్వానం సెప్టెంబర్ 6న మార్కాపురంలో జరిగే సభకు భారీగా తరలిరావాలి గొట్టిముక్కల యోహాను పిలుపు

ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

సెప్టెంబర్6వ తేదీన మార్కాపురం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న "రాజ్యాంగ పరిరక్షణ సభ"ను విజయవంతం చేసేందుకు మార్కాపురం జిల్లా మాలల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా వినుకొండ నియోజకవర్గ మాల మహానాడు సెక్రటరీ పిడుగు విజయ్ బాబును సభకు ప్రత్యేకంగా ఆహ్వానించారు.మార్కాపురం జిల్లా మాలల జేఏసీ వైస్ ప్రెసిడెంట్ గొట్టిముక్కల యోహాను నేతృత్వంలోని బృందం వినుకొండలో పిడుగు విజయ్ బాబును కలిసి సభకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేసింది. ఈ సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ,



దళితుల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం నిర్వహిస్తున్న సభ ప్రాముఖ్యతను జేఏసీ ప్రతినిధులు వివరించారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించుకోవడంతో పాటు సామాజిక న్యాయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని గొట్టిముక్కల యోహాను అన్నారు. సెప్టెంబర్ 6న మార్కాపురంలో జరిగే మహాసభకు వినుకొండ నియోజకవర్గం నుంచి మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఆహ్వానాన్ని స్వీకరించిన పిడుగు విజయ్ బాబు మాట్లాడుతూ, రాజ్యాంగ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఈ సభకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. వినుకొండ నియోజకవర్గానికి చెందిన శ్రేణులతో కలిసి సెప్టెంబర్ 6న మార్కాపురం సభకు హాజరవుతామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో తాడిమళ్ల వెంకట నర్సు (భారతీయుడు), బొందలపాటి బాబు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన హరిశ్చరణ్ దేవగన్ కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన:అప్పిశెట్టి ఉదయ్ శంకర్

ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026

ఢిల్లీకి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు, నీచ్ అగ్రికల్చరల్ ఆర్గనైజింగ్ ఫార్మల్ లిమిటెడ్ చైర్మన్ హరిశ్చరణ్ దేవగన్ పుట్టినరోజు సందర్భంగా మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ శంకర్ హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఉదయ శంకర్ మాట్లాడుతూ.. హరిశ్చరణ్ దేవగన్ బీజేపీ బలోపేతానికి, ప్రజాసేవకు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.

పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సీనియర్ నాయకుడిగా ఆయన అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.హరిశ్చరణ్ దేవగన్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ప్రజలకు మరియు పార్టీకి మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు,



సుఖసంతోషాలు, శాంతి, సమృద్ధి కలగాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా నిండు నూరేళ్లు జీవించాలని అప్పిశెట్టి ఉదయ శంకర్ కోరారు.ఈ సందర్భంగా హరిశ్చరణ్ దేవగన్‌కు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ

ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ కార్యక్రమాల విస్తరణ, కార్యకర్తలకు మార్గదర్శకత్వం వంటి అంశాల్లో హరిశ్చరణ్ దేవగన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఉదయ శంకర్ పేర్కొన్నారు.

హరిశ్చరణ్ దేవగన్ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయనకు మరింత విజయవంతమైన ప్రజా జీవితాన్ని ఆకాంక్షించారు.

# జగిత్యాల జిల్లా ప్రజల సమస్యలను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

ట్రై నెట్ న్యూస్ 25 ,ఆగస్టు 2026



ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజు జగిత్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 17 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి. సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి.





ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని అమ్మాపురం గ్రామ సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 75వ వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మొక్కలు జీవకోటికి ప్రాణాధారమని ప్రస్తుత ఎలినోవా పరిస్థితులను ఎదుర్కొనడం కొరకు గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని తద్వారా వర్షాలు కురుస్తాయని వారు తెలిపారు. గ్రామంలోని ఇంటి పరిసరాల్లో కూడా ఎక్కువ మొత్తంలో మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఇంటి యజమాని పై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విశాల్, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్,ఫీల్డ్ అసిస్టెంట్ గూడెల్లి యాకన్న ,వార్డు సభ్యులు రజిత,చైతన్య, యాకమ్మ, సునీత, బూబ సురేష్ మాజీ సర్పంచ్ తమ్మెర వీరభద్రరావు, మాజీ ఎంపీటీసీ దొనుక ఉప్పలయ్య, గ్రామ పెద్దలు, వి బి జి రామ్ జి కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరు నియోజకవర్గం కాపునాడు అధ్యక్షుడిగా కటారికొండ వెంకటేశ్వర్లు.




ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

ఆలూరు మండలం పరిధిలోని మొలగవల్లి గ్రామానికి చెందిన డీలర్ కటారికొండ వెంకటేశ్వర్లు ఆలూరు నియోజకవర్గం కాపు నాడు అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా కాపునాడు రాష్ట్ర అధ్యక్షులు ఆర్జా రామకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో కాపులంతా ఐక్యమత్యంతో మన జాతిని అభివృద్ధి చేసుకుంటూ రాజకీయాల్లో రానివ్వాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆలూరు నియోజకవర్గం కాపునాడు అధ్యక్షులు డీలర్ కటారి కొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలోనూ కర్నూలు జిల్లాలోనూ కాపు సామాజిక వర్గాన్ని కర్నూలు జిల్లా స్థాయిలో ఏకతాటిపై నిలవడానికి నా శాయి శక్తుల కృషి చేస్తానన్నారు. అదేవిధంగా స్థానిక సంస్థలు ఎన్నికల్లోనూ సార్వత్రిక ఎన్నికల్లోనూ కాపు, బలిజ, తెలగ సామాజిక వర్గాలతో కలిసి చట్టసభల్లో మన జాతి ఉండే విధంగా ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించి ఐక్యమత్యంతో ముందుకు సాగే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ తిరిగి మన సామాజిక వర్గాన్ని ఒక్కతాటిపై తీసుకురావడానికి మరియు జిల్లా స్థాయిలో మన సామాజిక వర్గాన్ని సమావేశపరిచి కాపునాడు సత్తా ఏమిటో ప్రభుత్వాలకు తెలిసే విధంగా కృషి చేయుటకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాపు బలిజ తెలగ సామాజిక వర్గాల నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారమే లక్ష్యం.. జైభీమ్ రావు భారత్ పార్టీ బలోపేతానికి కేవీ కృష్ణారావు పిలుపు



ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

నాగులుప్పలపాడు మండల పార్టీ అధ్యక్షుడిగా కొట్టే శ్యామ్ సుందరం, కార్యదర్శిగా పెద్దపూడి రాఘవులు నియామకం మంగళవారం సాయంత్రం సంతనూతలపాడు నియోజకవర్గంలోని నాగులుప్పలపాడు మండల కేంద్రంలో జైభీమ్ రావు భారత్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాటుకూరు డేవిడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి పార్టీ జిల్లా అధ్యక్షులు కేవీ కృష్ణారావు, ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర కార్యదర్శి చిట్టిమాల సంపత్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యాధికార లక్ష్యసాధన కార్యక్రమంలో భాగంగా నాగులుప్పలపాడు మండల పార్టీ అధ్యక్షుడిగా కొట్టే శ్యామ్ సుందరం, మండల కార్యదర్శిగా పెద్దపూడి రాఘవులను నియమించారు. జిల్లా అధ్యక్షులు కేవీ కృష్ణారావు వారికి పార్టీ కండువాలు కప్పి బాధ్యతలు అప్పగించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసి, రాజ్యాధికార సాధన దిశగా కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కేవీ కృష్ణారావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సప్పిడి వెంకటస్వామి, బీఎస్ఐ జిల్లా నాయకులు పాలడుగు రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలి

ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026



వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ పిలుపునిచ్చారు.

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయల ప్రాంగణంలో మంగళవారం వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి గిరి గౌడ్, నాయకులు పాలాది మల్లీశ్వరి రంగనాథం, మసిగుండ్ల వెంకటేష్, మరిపల్లి మంజుల శ్రీను, రేవల్లి మానస రాజు, సత్యనారాయణ , గ్రామ పంచాయితీ సిబ్బంది కారోబార్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం డిపోలో ఎంప్లాయిూస్ యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు



ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

మహేశ్వరం డిపోలో ఎంప్లాయిూస్ యూనియన్ నూతన కమిటీని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను డిపో మేనేజర్‌కు పరిచయం చేశారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా జయేందర్ గౌడ్, కార్యదర్శిగా పెంటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాలరాజు, జనరల్ సెక్రటరీగా శ్రీనివాస్, కోశాధికారిగా లింగల్లా రఘు ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమంలో సురేష్, రవి, ఐలయ్య, దేవేందర్, G. కుమార్, గోపీచంద్‌తో పాటు రాష్ట్ర కమిటీ నాయకులు బాబు, గోపాల్, పాపయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ సభ్యులకు నాయకులు అభినందనలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం, వారి సంక్షేమం కోసం ఐక్యంగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

## సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎల్

ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు, సిబ్బంది విధుల నిర్వహణను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సానుకూలంగా విని, చట్టపరంగాసత్వరపరిష్కారం చూపాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నిబంధనల ప్రకారం నమోదు చేసి, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిరంతరం నిఘా ఉంచాలని, రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేసి దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులు మరియు అసాంఘిక కార్యకలాపాలకు




పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. మహిళలు, బాలల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

బీట్ వ్యవస్థను పటిష్టం చేసి గ్రామాల్లో నిరంతరం పర్యటించాలని, డయల్-112 ద్వారా వచ్చే సమాచారంపై వెంటనే స్పందించాలని సూచించారు.



పోలీస్ స్టేషన్ రికార్డులు, కేసు డైరీలు, ఇతర రిజిస్టర్లను ఎప్పటికప్పుడు నవీకరించాలని, విధి నిర్వహణలోక్రమశిక్షణ,సమయపాలనపాటిస్తూప్రజల కు అందుబాటులో ఉండాలని ఎస్పీ ఆదేశించారు.

ఇట్టి తనిఖీ లో డీఎస్పీ శ్రీనివాస్, నిర్మల్ రూరల్ సీఐ కృష్ణ, సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు

## జమ్మిచెట్టు-అరుగు నిర్మాంచుటకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని తహసిల్దార్ జి.సుభద్రమ్మ కు వినతి పత్రం అంద జేసిన బిజెపి నాయకులు



ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామంలో జమ్మిచెట్టు అరుగు నిర్మించుటకు ప్రభుత్వ భూమిని కేటాయింబాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్, బిజెపి మండల ప్రధాన కార్యదరి ప్రవీణ్ కుమార్, గ్రామ ప్రజలతో కలిసి తహశీల్దార్ జీ.సుబద్రమ్మకు వినతి పత్రం అందజేశారు.



పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామంలో పురాతనంగా ఉన్న జమ్మిచెట్టును, దాని అరుగును 340 సి నేషనల్ హైవే కొరకు తొలగించబడింది. హిందూ సంప్రదాయం ప్రకారం 'దసరా " పండుగ రోజున గ్రామ పెద్దలు, ప్రజలు, పిల్లలు, మహిళలు సంప్రదాయం ప్రకారం మేళతాళాలతో సందరి చేస్తు కుంటూ జిమ్మిచెట్టు వద్దకు వెళ్ళి చెట్టుకు పూజలు చేసి, జమ్మి చెట్టు చుట్టు ప్రదక్షిణలు చేసి జమ్మిపతర తీసుకొని గ్రామంలో ఉన్న గురువులు, పెద్దలు, తల్లి దంత్రులకు, దేవాలయాలకు వెళ్ళి ఆకులతో దీవించుకుంటారన్నారు. అలాగే దేవాలయాలకు కూడా తిరిగి మొక్కు కుంటారనీ తెలిపారు. అలాంటి పవిత్రమైన జమ్మిచెట్టు అరుగు నిర్మించుకోవడానికి రుద్రవరం గ్రామంలో ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరుతూ తహసిల్దార్ జి.సుభద్రమ్మకు గ్రామ ప్రజలతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ విలతిని స్పందించిన తహసిల్దార్ జి.సుభద్రమ్మ మా విఆర్ఓ ద్వారా స్థలాన్ని పరిశీలన చేసి కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

ఈ భారతీయ జనతా పార్టీ నాయకులు సూర్యం, వెంకటేశ్వర్లు, మురళీమోహన్, షాలు, గ్రామ ప్రజలు శివ, ప్రసాద్, వేణుగోపాల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల బకాయి - బీజేపీ లడాయి: 48 గంటల నిరాహార దీక్షలో నిర్మల్ జిల్లా బీజేపీ నేతలు

ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

రాష్ట్రంలోపెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు .చేపట్టిన 48 గంటల నిరాహార దీక్ష రెండో రోజు కూడా కొనసాగుతోంది.

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆరోపిస్తూ చేపట్టిన ఈ దీక్షకు రాష్ట్ర నలుమూలల నుండి బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున సంఘీభావం తెలుపుతున్నారు.

ఇందులో భాగంగా నిర్మల్ జిల్లా నుండి సీనియర్ నాయకులు తరలివెళ్లి దీక్షలో పాల్గొన్నారు.

**దీక్షలో పాల్గొన్న నిర్మల్ జిల్లా నాయకులు:**

నిర్మల్ జిల్లా సీనియర్ నాయకులు అయ్యన్న భూమయ్య

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి పాండే నారాయణ్ రెడ్డి

రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి పడిపెల్లి గంగాధర్




నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాడేవార్ సాయినాథ్ జిల్లా మోర్చా అధ్యక్షులు, ఎస్.టి. మోర్చా అధ్యక్షులు భైంసా.నగర ఉపాధ్యక్షులు చొప్పరి వెంకటేష్

భైంస నగర యువ నాయకులు కాసరోల్ల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బి"కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఫీజు రీయింబర్స్‌మెంట్‌బకాయిలువిడుదలచేయకపోవడంతో రాష్ట్రంలోని లక్షలాది మంది పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.




కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల నుండి ఫీజులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నాయి. సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయి.

వెంటనే ప్రభుత్వం స్పందించి బకాయిలు విడుదల చేయాలి. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తునఆందోళనలుచేపడతాంఅని హెచ్చరించారు. రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు.చేపట్టిన ఈ దీక్షకు విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రుల నుండి కూడా మద్దతు లభిస్తోందని తెలిపారు.

## గణేష్ నగర్ లో రామాయణ ప్రవచనాలతో ఆధ్యాత్మిక శోభ - భక్తిశ్రద్ధలతో పాల్గొన్న కాలనీవాసులు

ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

భైంసా పట్టణంలోని గణేష్ నగర్ లో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని రామాయణ ప్రవచన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరుగుతోంది.

శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆచార్యులు ప్రవీణ్ సార్ రామాయణంలోని అయోధ్య, అరణ్య కాండాల విశిష్టతను, సీతారాముల ఆదర్శ జీవన విధానాన్ని, రామాయణంలోని నీతి కథలను భక్తులకు వివరిస్తూ ప్రవచనాలు అందిస్తున్నారు.

ఈ ప్రవచన కార్యక్రమంలో గల్లీ వాసులు, మహిళలు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి పారవశ్యంలో మునిగిపోతున్నారు. ప్రతిరోజూ సాయంత్రం



జరుగుతున్న ఈ ప్రవచనాలకు మహిళల హాజరు అధికంగా ఉంటోంది.

అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమాన్ని గణేష్ నగర్ వాసులు, మున్నూరు కాపు సంఘం సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అక్రమ మద్యం తయారీపై దాడులు



ట్రై నెట్ న్యూస్। 25 ,ఆగస్టు 2026

సిరిసిల్ల జిల్లా పరిధిలోని ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ టి ఎఫ్ హైదరాబాద్, ఎస్హెచ్ఓ ఎల్లారెడ్డిపేట, డి టి ఎఫ్ సిరిసిల్ల, సిరిసిల్ల ఎక్సైజ్ సిబ్బంది సంయుక్తంగా ఎల్లారెడ్డిపేట మండల పరిధిలోని పలు తండాల్లో అక్రమ మద్యం తయారీ మరియు నిల్వలపై దాడులు నిర్వహించారు.

గోవింద్రావుపేట తండా, ఖమ్మంపేట తండా, బక్కిరెడ్డితండా, లైన్ తండా, నిమ్మపల్లి తండా తదితర ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో అక్రమ మద్యం తయారీకి ఉపయోగిస్తున్న ముడిసరుకు, పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

ఈ దాడుల్లో మొత్తం 8 కేసులు నమోదు చేసి, 6 మందిని అదుపులోకి తీసుకున్నారు. సుమారు 16 లీటర్ల అక్రమ మద్యం, 100 కిలోల మహువా పువ్వులు, 500 లీటర్లకు పైగా బెల్లం పులియబెట్టిన మిశ్రమం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. అక్రమంగా మద్యం తయారు చేసి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం ఉంటే ఎక్సైజ్ శాఖకు తెలియజేయాలని అధికారులు ప్రజలను కోరారు.

ట్రై నెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

బుధవారం,ఆగస్టు ,26, 2026

www.trinetnews.com

# ఏపీలో జూనియర్ డాక్టర్లతో చర్చలు విఫలం.. కొనసాగుతున్న సమ్మె ఉత్కంఠ

ట్రై నెట్ న్యూస్25వ ఆగస్టు 2026

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జూనియర్ డాక్టర్ల సమ్మె అంశం మరింత ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ప్రభుత్వ ప్రతినిధులు, వైద్య శాఖ అధికారులు మరియు జూనియర్ డాక్టర్ల సంఘం ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు ఏకాభిప్రాయానికి రాకపోవడంతో విఫలమైనట్లు తెలుస్తోంది. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జూనియర్ డాక్టర్లు పట్టుబడుతుండగా, ప్రభుత్వ పక్షం కూడా సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు స్పష్టమైన హామీ లభించకపోవడంతో జూనియర్‌డాక్టర్లుతమ ఆందోళనను కొనసాగించేందుకు సిద్ధమవుతున్నారు.జూనియర్ డాక్టర్ల సమ్మె కారణంగా ప్రభుత్వ బోధనాసుపత్రులు, వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రభావం పడే పరిస్థితి ఏర్పడింది. అత్యవసర సేవలకు మాత్రం అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని వైద్యులు చెబుతున్నప్పటికీ, సాధారణ వైద్య సేవలు, బయటి రోగుల విభాగం సేవలు మరియు ఇతర కార్యకలాపాలపై ప్రభావం కనిపిస్తోంది.జూనియర్ డాక్టర్లు ప్రధానంగా తమకు సంబంధించిన పలు డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్నారు. విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, భద్రత, వేతనాలు మరియు ఇతర సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ డిమాండ్లపై గతంలో కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, తగిన పరిష్కారం లభించలేదని జూనియర్ డాక్టర్ల ప్రతినిధులు పేర్కొంటున్నారు.




చర్చల సందర్భంగా ప్రభుత్వ ప్రతినిధులు సమస్యలను పరిశీలిస్తామని, దశలవారీగా పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు సమాచారం. అయితే జూనియర్ డాక్టర్లు మాత్రం స్పష్టమైన గడువుతో కూడిన హామీ ఇవ్వాలని కోరినట్లు తెలుస్తోంది. మాటలకే పరిమితం కాకుండా తమ డిమాండ్ల అమలుకు ప్రభుత్వం లిఖితపూర్వక హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో ఇరుపక్షాల మధ్య పూర్తి స్థాయి ఏకాభిప్రాయం కుదరకపోవడంతో చర్చలు ఫలించలేదు.

జూనియర్ డాక్టర్ల సమ్మె కారణంగా సాధారణ ప్రజలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తోంది. సీనియర్ డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది ద్వారా అత్యవసర వైద్య సేవలను కొనసాగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా అత్యవసర విభాగం, ప్రసూతి సేవలు, ప్రమాద బాధితులకు చికిత్స వంటి కీలక సేవలకు ఎటువంటి ఆటంకం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

అయితే ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రతిరోజూ వేలాది మంది పేద, మధ్యతరగతి ప్రజలు చికిత్స కోసం వస్తుంటారు. జూనియర్ డాక్టర్ల సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల కొంతమంది రోగులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే ఆసుపత్రుల్లో ఉన్న రోగులు, వారి కుటుంబ సభ్యులు కూడా సమ్మె పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు.

వైద్య సేవలు ప్రజల ప్రాణాలకు సంబంధించిన అత్యంత కీలకమైన రంగమని, ఈ సమస్యను ప్రభుత్వం మరియు జూనియర్ డాక్టర్లు పరస్పర చర్చల ద్వారా త్వరగా పరిష్కరించుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి. ఒకవైపు జూనియర్ డాక్టర్ల సమస్యలను పరిష్కరించడం ఎంత ముఖ్యమో, మరోవైపు ఆసుపత్రుల్లో రోగులకు నిరంతరాయంగా వైద్య సేవలు అందించడం కూడా అంతే ముఖ్యమని వారు పేర్కొంటున్నారు.

జూనియర్ డాక్టర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ తమ ఉద్యమం రోగులకు ఇబ్బంది కలిగించాలనే ఉద్దేశంతో కాదని స్పష్టం చేస్తున్నారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఆందోళన చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమ డిమాండ్లపై స్పష్టమైన హామీ ఇస్తే సమ్మె విరమణపై నిర్ణయం తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొంటున్నారు.

మరోవైపు వైద్య శాఖ అధికారులు జూనియర్ డాక్టర్లతో చర్చల ద్వారానే సమస్యను పరిష్కరించాలని భావిస్తున్నారు. చర్చల తలుపులు మూసివేయలేదని, అవసరమైతే మళ్లీ జూనియర్ డాక్టర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పరిష్కారం కనుగొనే ప్రయత్నం చేస్తామని ప్రభుత్వ వర్గాలు సూచిస్తున్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్ల ఆందోళనపై రాజకీయ వర్గాలు కూడా స్పందిస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. ఆరోగ్య రంగంలో ఏర్పడిన ఈ ప్రతిష్ఠంభన ఎక్కువ రోజులు కొనసాగకుండా త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం అందరి దృష్టి ప్రభుత్వం తదుపరి తీసుకునే నిర్ణయంపైనే ఉంది. జూనియర్ డాక్టర్లతో మరోసారి చర్చలు జరుగుతాయా? వారి డిమాండ్లపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది? సమ్మె ఎప్పుడు ముగుస్తుంది? అనే ప్రశ్నలు ప్రజల్లో ఉత్కంఠను పెంచుతున్నాయి.

జూనియర్ డాక్టర్ల న్యాయమైన సమస్యలకు పరిష్కారం చూపుతూ, అదే సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వైద్య సేవలను కొనసాగించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. చర్చలు సానుకూలంగా ముగిసి, త్వరలోనే జూనియర్ డాక్టర్ల సమ్మెకు తెరపడాలని అందరూ ఆశిస్తున్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు








ట్రై నెట్ న్యూస్25వ ఆగస్టు 2026

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం రాంగోపాల్ పేట డివిజన్ లోని సింది కాలనీలో గల వెంకట్రావ్ పార్క్ లో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం కాలనీ వాసులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్క్ లో తిరిగి పరిశీలించారు. పార్క్ లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. పచ్చదనం పెరిగితే కాలుష్య నియంత్రణ జరిగి ఆరోగ్య వంతమైన జీవితాన్ని గడపగలమని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 19,854 చదరపు కిలోమీటర్లు ఉన్నదని చెప్పారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత హరితహారం అనే కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, రహదారుల వెంట, ప్రభుత్వ ఖాళీ స్థలాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగిందని వివరించారు. ఫలితంగా 2021 నాటికి 21,214 చదరపు కిలోమీటర్ల కు పెరిగిందని చెప్పారు. భవిష్యత్ తరాలకు మనం ఇవ్వాల్సింది ఆస్తులు, అంతస్తులు కాదని ఆరోగ్యవంతమైన జీవితమని అని అన్నారు. కార్యక్రమంలో కవాడిగూడా సర్కిల్ ఈజ పుష్పలత, హార్టికల్చర్ ఈఈ చంద్రశేఖర్, సత్యనారాయణ, ఏజు చంద్రశేఖర్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, రాంగోపాల్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, ఆంజనేయులు, అరుణ్ భట్, గణేష్, కోటేశ్వర్ గౌడ్, దీపక్ గుప్త, చంద్ర ప్రకాష్ , కాలనీ వాసులు ప్రవీణ్, పత్తిపాక సంజయ్ తదితరులు ఉన్నారు.

# అమెరికా పర్యావరణ అనుమతులపై తెలంగాణ సీఎం విమర్శలు.. ప్రధాని మోదీపై ప్రశ్నల వర్షం

ట్రై నెట్ న్యూస్25వ ఆగస్టు 2026

హైదరాబాద్: పర్యావరణ పరిరక్షణ పేరుతో అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వకపోవడం, కేంద్ర ప్రభుత్వవిధానాలు,తెలంగాణఅభివృద్ధికి సంబంధించిన అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో స్పందించారు. అమెరికాలో పర్యావరణ పరిరక్షణకు సంబంధించిననిబంధనలనుఉదాహరణగా ప్రస్తావిస్తూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు.

అభివృద్ధి కార్యక్రమాలు, పారిశ్రామిక ప్రాజెక్టులు, మౌలిక వసతుల కల్పన విషయంలో రాష్ట్రాలకు కేంద్రం నుంచి తగిన సహకారం అందాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ అత్యంత ముఖ్యమైనదే అయినప్పటికీ, అభివృద్ధికి ఆటంకం కలిగించే విధంగా నిబంధనలను అమలు చేయకూడదని ఆయన అభిప్రాయపడ్డారు.

అమెరికాలో కూడా పర్యావరణ పరిరక్షణకు కఠినమైన నిబంధనలు ఉన్నాయని, అక్కడ అభివృద్ధి మరియు పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను పాటించేందుకుప్రత్యేక విధానాలు అమలవుతున్నాయని సీఎం పేర్కొన్నారు. అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన అనుమతుల విషయంలో స్పష్టమైన విధానం ఉండాలని, ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన పనులు అనవసరంగా ఆలస్యం కాకూడదని అన్నారు.



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు కీలక ప్రాజెక్టులు, మౌలిక వసతుల పనులకు పర్యావరణ అనుమతులు,కేంద్రఅనుమతులుఅవసరమవుతున్నాయని సీఎం ప్రస్తావించారు. రాష్ట్రాల అభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వం సమాన దృష్టి పెట్టాలని ఆయన కోరారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు.పర్యావరణ పరిరక్షణను నిర్లక్ష్యం చేయాలని తాము ఎప్పుడూ చెప్పడం లేదని, అయితే పర్యావరణ అనుమతుల పేరుతో అభివృద్ధి పనులను నిరవధికంగా నిలిపివేయడం సరైన విధానం కాదని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే పరిశ్రమలు, రహదారులు, ఇతర మౌలిక వసతుల ప్రాజెక్టులు సమయానికి పూర్తవ్వాలంటే అనుమతుల ప్రక్రియలో పారదర్శకత, వేగం ఉండాలని ఆయన అన్నారు.ప్రధాని మోదీ తరచుగా దేశ అభివృద్ధి, వేగవంతమైన మౌలిక వసతుల నిర్మాణం గురించి మాట్లాడుతున్నారని, అయితే రాష్ట్రాలకు సంబంధించిన ప్రాజెక్టుల విషయంలో కేంద్రం కూడా అదే వేగంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని సీఎం వ్యాఖ్యానించారు. అభివృద్ధి కోసం ఒకే విధమైన ప్రమాణాలు ఉండాలని, రాష్ట్రాల పట్ల వివక్ష చూపకూడదని అన్నారు.

తెలంగాణకు రావాల్సిన కేంద్ర సహాయం, పెండింగ్‌లో ఉన్న పలు అంశాలపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు కేంద్ర దృష్టికి తీసుకెళ్లిందని సీఎం పేర్కొన్నారు.రాష్ట్రఅభివృద్ధికార్యక్రమాలకుసంబంధించిన అనుమతులు త్వరితగతిన ఇవ్వాలని, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణతో పాటు పారిశ్రామిక అభివృద్ధి కూడా అవసరమని, ఈ రెండింటి మధ్య సరైన సమతుల్యత ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ప్రకృతిని కాపాడుకుంటూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే విధానాన్ని అనుసరించాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో పర్యావరణానికి హాని తగ్గించే పద్ధతులతో అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేయడం సాధ్యమని తెలిపారు.

అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో పర్యావరణ అంశాలకు ప్రాధాన్యత ఇస్తూనే ఆర్థిక అభివృద్ధిని కొనసాగిస్తున్నారని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. భారతదేశం కూడా వేగవంతమైన అభివృద్ధి సాధించాలంటే కేంద్రం, రాష్ట్రాలు పరస్పర సహకారంతో పనిచేయాలని అన్నారు.


ఈ అంశంపై తెలంగాణలో రాజకీయ చర్చ కొనసాగుతోంది. అధికార పార్టీ నాయకులు సీఎం వ్యాఖ్యలను సమర్థిస్తూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి మరింత సహకారం అందించాలని కోరుతున్నారు. మరోవైపు ప్రతిపక్ష పార్టీలు కూడా ఈ అంశంపై తమదైన రీతిలో స్పందిస్తున్నాయి.

తెలంగాణ అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులకు కేంద్రం తక్షణమే అనుమతులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. ప్రజల సంక్షేమం, ఉపాధి కల్పన, పారిశ్రామిక అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పూర్తి సహకారం అందించాలని సీఎం కోరారు.

పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ఒక రాష్ట్రానికి సంబంధించిన అంశం కాదని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవాళి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో ప్రజల అభివృద్ధి, జీవన ప్రమాణాల మెరుగుదల కూడా ప్రభుత్వాల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.

మొత్తం మీద, అమెరికా పర్యావరణ అనుమతుల అంశాన్ని ప్రస్తావిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వ విధానాలపై తెలంగాణ ముఖ్యమంత్రి చేసిన విమర్శలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూనే రాష్ట్రాల అభివృద్ధికి అడ్డంకులు తొలగించాలని, కేంద్ర ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతోంది.

# నువ్వూ -- నేనూ నడిచేది ఒకే బాట, ఒకే మాట జీవిత ప్రయాణానికి దిశానిర్దేశం చేసిన అద్భుత గీతం




ట్రై నెట్ న్యూస్25వ ఆగస్టు, 2026

తెలుగు సినీ సంగీత ప్రపంచంలో కొన్ని పాటలు కేవలం వినోదాన్ని అందించడానికే పరిమితం కావు. అవి జీవితానికి ఒక సందేశాన్ని, మనిషి నడవాల్సిన మార్గానికి ఒక దిశను చూపుతాయి. అలాంటి అద్భుతమైన భావగీతాలలో ఒకటి "నువ్వూ.. నేనూ.. నడిచేది ఒకే బాట, ఒకే బాట... నువ్వూ.. నేనూ.. పలికేది ఒకే మాట, ఒకే మాట..."ఈ పాట "డబ్బుకు లోకం దాసోహం" అనే తెలుగు చలనచిత్రంలోని ప్రముఖ గీతం. ఈ చిత్రం 1973 జనవరి 12న విడుదలైంది. ఈ చిత్రంలో నందమూరి తారక రామారావు కథానాయకుడిగా, జమున కథానాయికగా నటించారు. డి. యోగానంద్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి కె.వి. మహదేవన్ సంగీతం అందించగా, ఈ పాటను ప్రముఖ కవి సి. నారాయణరెడ్డి రచించారు. ఘంటసాల, పి. సుశీల గానం ఈ గీతానికి మరింత మాధుర్యాన్ని అందించింది.

గీతంలోని పల్లవి

నువ్వూ.. నేనూ.. నడిచేది ఒకే బాట, ఒకే బాట
నువ్వూ.. నేనూ.. పలికేది ఒకే మాట, ఒకే మాట
ఆ బాట ఏనాడు తిరుగులేనిదీ
ఆ మాట ఏనాడు తీరిపోనిదీ...'

ఈ గీతం ప్రేమగీతంలా వినిపించినప్పటికీ, ఇందులోని భావం ఎంతో విశాలమైనది. ఇద్దరు వ్యక్తులు ఒకే లక్ష్యంతో, ఒకే ఆశయంతో, ఒకే మార్గంలో నడవడమే ఈ పాట యొక్క ప్రధాన సందేశం.

"నువ్వూ--నేనూ" అనేది కేవలం ఇద్దరు వ్యక్తులను మాత్రమే సూచించదు. భార్యాభర్తలు కావచ్చు, స్నేహితులు కావచ్చు, సహచరులు కావచ్చు, సమాజంలోని వ్యక్తులు కావచ్చు---మంచి లక్ష్యం కోసం అందరూ కలిసినప్పుడు వారి ప్రయాణం ఒకే బాటగా మారుతుంది.

**ఒకే బాట అంటే ఏమిటి?**

జీవితంలో మనకు ఎన్నో మార్గాలు ఎదురవుతాయి. కొన్ని సులభమైనవి, కొన్ని కష్టమైనవి. కొన్ని మనలను తాత్కాలిక ఆనందానికి తీసుకెళ్తాయి. మరికొన్ని శాశ్వతమైన గౌరవం, సంతృప్తి వైపు నడిపిస్తాయి.

ఈ పాట చెప్పే "ఒకే బాట" అంటే నిజాయితీ, ధర్మం, కృషి, మానవత్వం, మంచితనం అనే మార్గం.

"ఒకే మాట" అంటే విశ్వాసం, సత్యం, నిబద్ధత. మనం చెప్పే మాటకు కట్టుబడి ఉండాలి. మన లక్ష్యం మంచిదైతే, మన అడుగులు కూడా మంచివైపే పడతాయి.

దూరాన ఉన్న శిఖరాల వైపు...

ఈ పాటలో వచ్చే భావం ప్రకారం, దూరంగా ఉన్న శిఖరాలు మనలను చేరమని ఆహ్వానిస్తున్నాయి. ఉదయించే సూర్యకిరణాలు కొత్త ప్రయాణానికి ప్రేరణ ఇస్తున్నాయి.

శిఖరం అంటే కేవలం కొండ శిఖరం కాదు. జీవితంలో ఉన్నత స్థానం, విజయం, గౌరవం, సాధన కూడా ఒక శిఖరమే.

మన పయనం ఎక్కడివరకు అని ప్రశ్నించినప్పుడు, ఈ పాట ఇచ్చే సమాధానం చాలా గొప్పది---ఆ శిఖరాలు చేరే వరకు మన ప్రయాణం కొనసాగాలి.

మంచి ఆశయాలే మనిషిని ఉన్నతంగా నిలబెడతాయి

ఈ గీతంలోని మరో గొప్ప భావం ఏమిటంటే---చిరుగాలిలో ఉన్న శబ్దాలు మురళిలో చేరితే రాగాలుగా మారతాయి. వానచినుకులు ముత్యపు చిప్పల్లో పడితే ముత్యాలుగా మారతాయి.

అలాగే మనిషిలో ఉన్న సామర్థ్యానికి సరైన దిశ, మంచి ఆలోచన, మంచి ఆశయం కలిస్తే జీవితం గొప్పదవుతుంది.

మంచి ఆశయాలు ఉన్నప్పుడు మనుషులందరూ మచ్చలేని వెలుగు వైపు పయనించగలరు.

ఇదే ఈ పాట యొక్క అసలు తాత్పర్యం.

నేటి సమాజానికి కూడా వర్తించే సందేశం

నేటి కాలంలో అభిప్రాయాలు వేరు, మార్గాలు వేరు, ఆలోచనలు వేరు. కానీ సమాజ శ్రేయస్సు, కుటుంబ సుఖం, దేశ అభివృద్ధి, మానవతా విలువలు అనే అంశాలలో మనందరి బాట ఒకటే కావాలి.

కుటుంబంలో భర్తాభార్యలు ఒకే లక్ష్యంతో నడిస్తే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుంది. సంస్థలో సభ్యులు ఒకే ఆశయంతో పనిచేస్తే ఆ సంస్థ విజయవంతమవుతుంది. దేశ ప్రజలు అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేస్తే దేశం శక్తివంతమవుతుంది.

అందుకే ఈ గీతం చెప్పే "నువ్వూ--నేనూ నడిచేది ఒకే బాట, పలికేది ఒకే మాట" అనేది శాశ్వత సందేశంగా నిలిచిపోయింది.

చిత్ర విశేషాలు

- చిత్రం: డబ్బుకు లోకం దాసోహం
- విడుదల తేదీ: 12 జనవరి 1973
- కథానాయకుడు: నందమూరి తారక రామారావు
- కథానాయిక: జమున
- దర్శకుడు: డి. యోగానంద్
- సంగీతం: కె.వి. మహదేవన్
- గీత రచయిత: సి. నారాయణరెడ్డి
- గాయకులు: ఘంటసాల, పి. సుశీల

మొత్తంగా, "నువ్వూ--నేనూ నడిచేది ఒకే బాట, ఒకే మాట" అనే గీతం రెండు హృదయాల కలయికను మాత్రమే కాదు, మంచి ఆశయాల కోసం కలిసికట్టుగా ముందుకు సాగాల్సిన మానవ జీవిత సందేశాన్ని అందిస్తుంది.

మన బాట మంచిదైతే మన గమ్యం గొప్పదవుతుంది.

మన మాట మంచిదైతే మన జీవితం అర్థవంతమవుతుంది.

అందుకే ఈ పాట నేటికీ సంగీత ప్రియుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంది.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై మంత్రి సత్యకుమార్ సమీక్ష.. భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ఆదేశాలు

ట్రై నెట్ న్యూస్25వ ఆగస్టు 2026

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న ప్రతిష్ఠాత్మక గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలను వేగవంతం చేసింది. పుష్కరాల ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రతా చర్యలు, రవాణా వ్యవస్థ, పారిశుధ్యం, వైద్య సేవలు తదితర అంశాలపై రాష్ట్ర మంత్రి సత్యకుమార్ సమీక్ష నిర్వహించారు. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు గోదావరి నది తీరానికి తరలివచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.సమీక్ష సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై వివరించారు. పుష్కరాల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో పనులు పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గోదావరి పుష్కరాలు కోట్లాది మంది హిందూ భక్తుల విశ్వాసానికి సంబంధించిన పవిత్రమైన కార్యక్రమమని మంత్రి పేర్కొన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా ఏర్పాట్లు ఉండాలని ఆయన అన్నారు. పుష్కర స్నానానికి వచ్చే ప్రతి భక్తుడికి సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.



పుష్కర ఘాట్ల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. నదిలో స్నానానికి వచ్చే భక్తుల భద్రత అత్యంత ముఖ్యమని, ప్రమాదాల నివారణకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు. గజ ఈతగాళ్లు, రక్షణ బృందాలు, అత్యవసర వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు.

ప్రతి పుష్కర ఘాట్ వద్ద అవసరమైన ప్రాథమిక సదుపాయాలను కల్పించాలని మంత్రి సూచించారు. తాగునీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి కేంద్రాలు, వస్త్రాలు మార్చుకునే గదులు, మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగులు, చిన్నారులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెప్పారు.

పారిశుధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. లక్షలాది మంది భక్తులు ఒకే ప్రాంతంలో చేరే అవకాశం ఉన్నందున చెత్త నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అవసరమని తెలిపారు. పుష్కర ఘాట్లు, పరిసర ప్రాంతాలు, రహదారులు మరియు ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు.పరిశుభ్రతనునిరంతరంపర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని ఆదేశించారు.

పుష్కరాల సందర్భంగా ట్రాఫిక్ నిర్వహణ కీలకమని మంత్రిపేర్కొన్నారు.భక్తులరాకపోకలకుఅనుగుణంగాప్రత్యేకరవాణా ప్రణాళిక రూపొందించాలని సంబంధిత శాఖలను కోరారు. ప్రధాన ఘాట్లకు వెళ్లే మార్గాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించాలని సూచించారు. అవసరమైన చోట్ల ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేయాలని అన్నారు.

వైద్య సేవలకు కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. పుష్కరాల సమయంలో ప్రతి ముఖ్యమైన ఘాట్ వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు వైద్య బృందాలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. వృద్ధులు, చిన్నారులు మరియు ఇతర అత్యవసర వైద్య సహాయం అవసరమైన భక్తులకు ప్రత్యేక సేవలు అందించాలని కోరారు.

భక్తులకు సమాచారం అందించే వ్యవస్థను కూడా మరింత సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని సమీక్షలో చర్చించారు. పుష్కర ఘాట్లు, రవాణా మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, వైద్య సేవలు, తప్పిపోయిన వారి కోసం సహాయ కేంద్రాలు వంటి అంశాలపై స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైన చోట్ల బహుభాషా సమాచార వ్యవస్థను అందుబాటులో ఉంచాలని అధికారులు భావిస్తున్నారు.

పోలీసు శాఖ, రెవెన్యూ, దేవాదాయ, మున్సిపల్, వైద్య, రవాణా, అగ్నిమాపక శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ఒక్క శాఖపై బాధ్యత వదిలివేయకుండా ప్రతి శాఖ తమకు కేటాయించిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.


పుష్కరాల సందర్భంగా ప్రజల నుంచి వచ్చే సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు ప్రత్యేక సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కూడా మంత్రి సూచించారు. తప్పిపోయిన చిన్నారులు, వృద్ధులు, ఇతర భక్తులకు తక్షణ సహాయం అందించేందుకు ప్రత్యేక బృందాలు పనిచేయాలని పేర్కొన్నారు.

గోదావరి నది పవిత్రతను కాపాడుకోవడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి తెలిపారు. భక్తులు కూడా పుష్కరాల సమయంలో పరిశుభ్రత పాటిస్తూ, నదిని కలుషితం చేయకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు.

మొత్తం మీద గోదావరి పుష్కరాలను అత్యంత ఘనంగా, సురక్షితంగా, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సత్యకుమార్ స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళిక, శాఖల మధ్య సమన్వయం, పటిష్ఠమైన భద్రతా చర్యలతో గోదావరి పుష్కరాలను విజయవంతం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్‌షిప్

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 25:



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా భారత్ సి.సి. -- తిరుమల సి.సి. జట్ల మధ్య మ్యాచ్ జరిగింది.

ప్రతీక్ రాజ్ ఆల్‌రౌండ్ ప్రదర్శన.. అద్విత్ కార్తికేయకు 5 వికెట్లు

భారత్ సి.సి. 3 వికెట్ల తేడాతో ఘన విజయం

టాస్ గెలిచిన భారత్ సి.సి. తొలుత బౌలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన తిరుమల సి.సి. జట్టు 36.1 ఓవర్లలో 156 పరుగులకు ఆలౌటైంది. భారత్ సి.సి. బౌలర్ ఎం. అద్విత్ కార్తికేయ అద్భుతంగా బౌలింగ్ చేసి 10 ఓవర్లలో 34 పరుగులు ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు.157 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ సి.సి. జట్టు 36.4 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించి 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది.సి. ప్రతీక్ రాజ్ 65 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 52 పరుగులు చేసి భారత్ సి.సి. విజయంలో కీలక పాత్ర పోషించాడు. ప్రతీక్ రాజ్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో పాటు అద్విత్ కార్తికేయ 5 వికెట్ల ప్రదర్శన భారత్ సి.సి.కు ఘన విజయాన్ని అందించాయి.

ట్రై నెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
బుధవారం,ఆగస్టు ,26, 2026
www.trinetnews.com

## సుంకాలు దేశాలపై ట్రంప్ ఆగ్రహమ్..

ట్రై నెట్ న్యూస్25వ ఆగస్టు 2026

ఇజ్రాయిల్ పాలస్తీనా..రష్యా ఉక్రెయిన్..ఆగని యుద్ధాలు ..బీజేపీ కాంగ్ర్ స్ విరుద్ధ ఎజెండాలు..
బంగ్లాదేశ్ లో హిందువులపై ఆగని హింసాకాండ .కాష్మీర్..ఉగ్రదాడులు..కాల్పులు చల్లారని అగ్ని..
మణిపూర్..చ తీ స్గడ్ ..అగ్గాని తుపాకీ మోతలు. .రెండు తెలుగు రాష్ట్రాలుఅధికార ప్రతిపక్షాల పరస్పర ఆరోపణలు..మనకు పక్కోడికి ఎప్పుడూ ఘర్ష నే..!జీవితంలో విద్వేషమే ప్రధాన ఎజెండా!?
యుద్ధ భూమిలో పోరు చేస్తున్న మానవుడు..ఇంటా బైటా యుద్ధ క్షే త్రాలే !ఆయుధాలు లేకుంటే మనుగడ కష్టం..చుట్టూ రాగులుతున్న విద్వేషాగ్నిలో మన బతుకులు
జాగ్రత్త! !ఆర్ద్ర హైదరాబాద్

## తెలంగాణ రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం




ట్రై నెట్ న్యూస్25వ ఆగస్టు 2026

తెలంగాణరాష్ట్రంలోపర్యావరణ పరిరక్షణ,పచ్చదనం పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం -- మాస్ ప్లాంటేషన్కార్యక్రమంలోభాగంగాపద్మారావునగర్లోని స్కందగిరి హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వీ.చీ. రావు గారు ఆధ్వర్యం వహించి, పెద్ద సంఖ్యలో మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిలకలగూడ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గారు హాజరై మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రోత్సహించారు.

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్షిప్

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 25:



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ 'సి' డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్షిప్ లో భాగంగా ఆల్ సెయింట్స్ సి.సి. మరియు రాఘవి జాతశ్రీ సి.సి. జట్ల మధ్య మ్యాచ్ జరిగింది.ఎం. వికాస్ కుమార్, ఎ. కార్తికేయన్ అద్భుత ప్రదర్శనతో రాఘవి జాతశ్రీ క్రికెట్ క్లబ్కు ఘన విజయం
తొలుత బ్యాటింగ్ చేసిన ఆల్ సెయింట్స్ సి.సి. జట్టు 17.4 ఓవర్లలో కేవలం 49 పరుగులకే ఆలౌటైంది. రాఘవి జాతశ్రీ సి.సి. బౌలర్లలో ఎం. వికాస్ కుమార్ 6.4 ఓవర్లలో కేవలం 3 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టగా, ఎ. కార్తికేయన్ 4 ఓవర్లలో 14 పరుగులు ఇచ్చి 3 వికెట్లు సాధించారు.
50 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాఘవి జాతశ్రీ సి.సి. జట్టు కేవలం 11.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. సిద్ధస్మరణ్ బోయిని 2 ఫోర్లతో 34 పరుగులు చేసి జట్టు ఘన విజయంలో కీలక పాత్ర పోషించారు.
ఈ ఘన విజయం సందర్భంగా కోచ్లు టి.కె. నాగరాజ్, జె. సాయి లక్ష్మణ్, రేవంత్ సాయి, జట్టు కార్యదర్శి శ్రీమతి టి. దీపిక క్రీడాకారులను అభినందించారు.

## ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్కు ఘన సన్మానం




హైదరాబాద్,ముషీరాబాద్, ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 25:

నియోజకవర్గ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి క్రిస్ హోలీ స్పిరిట్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా మంగళవారం తెలంగాణ గంగపుత్ర ఆత్మగౌరవ భవనం ట్రస్ట్ ఆధ్వర్యంలో సిద్ధంశెట్టి టవర్స్ అపార్ట్మెంట్లో రామచందర్, ఆర్కే ప్రసాద్ అధ్యక్షతన ఎమ్మెల్యే ముఠా గోపాల్కు ఘన అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.
కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జై సింహా, కలిసేటి భీమ్రాజ్, నిమ్స్ సెక్యూరిటీ రిటైర్డ్ అధికారి బంగారి ఉమేష్, ముఠా నరేష్, విద్యాసాగర్, సాయి, హనుమంతు, పూసరాజు, నాగుల ప్రకాష్, డి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన సర్పంచ్ అరిగే ధర్మతేజ, ఎంపీడీవో శ్రీనిధి..



ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 25:

బీర్కూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు స్వచ్ఛభారత్ మరియు గ్రామపంచాయతీ ఉమ్మడి నిధులతో సామూహిక మరుగుదొడ్లను( బాత్ రూమ్ ) ముగ్గు వేసి భూమి పూజ చేసిన సర్పంచ్ అరిగే ధర్మ తేజ,ఎంపీడీవో శ్రీనిధి. 20ఫిట్ల పొడవు,12 ఫీట్ల అడ్డం కొలతలతో మూడు లక్షల రూపాయలను మరుగుదొడ్ల నిర్మాణానికి స్వచ్ఛభారత్ మరియు గ్రామపంచాయతీ ఉమ్మడి నిధులతో స్వచ్ఛభారత్ రెండు లక్షల పదివేలు,,గ్రామపంచాయతీ 90 వేల నిధులతో ఈ టాయిలెట్స్ నిర్మాణాన్ని నిధులను కేటాయించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వైద్యాధికారులు,ఎంపీవో మెహబూబ్,ఉపసర్పంచ్ పరమేష్, సెక్రటరీ గంగారం, జూనియర్ అసిస్టెంట్, హనుమంతరావు, వార్డు సభ్యులు రాహుల్, బసవరాజ్, రఘు,శంకర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## E20 పెట్రోల్ నాణ్యతపై కేంద్రం కఠిన నిబంధనలు: ఆటోమొబైల్ రంగానికి స్పష్టత

ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 25:




వివరాల్లోకి వెళ్తే...దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారంలో ఉన్న ఈ-20 పెట్రోల్ (ఇథనాల్ ఇర శాతం బ్లెండ్) నాణ్యతా ప్రమాణాలను మరింత పటిష్టం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలకమైన అడుగులు వేస్తోంది. ఆటోమొబైల్ రంగం నుండి వ్యక్తమవుతున్న వివిధ సాంకేతిక ఆందోళనలను పరిగణనలోకి తీసుకుంటూ, ఇంధన సరఫరాలో వంద శాతం పారదర్శకతను తీసుకురావాలని కేంద్రం గట్టి పట్టుదలతో ఉంది.
ప్రస్తుత నిబంధనలు చట్టబద్ధత దిశగా అడుగులు:ప్రస్తుతం ఈ-20 పెట్రోల్లో క్లోరైడ్ కంటామినేషన్ (కలుషితం కావడం) పరిమితిని మూడు పీపీఎం (పార్ట్స్ పర్ మిలియన్) లోపు ఉండేలా చూడటాన్ని స్వచ్ఛంద నాణ్యతా ప్రమాణాల కింద అమలు చేస్తున్నారు.
అయితే, ఈ నిబంధనను కేవలం స్వచ్ఛందంగా వదిలేయకుండా, ఇకపై చట్టబద్ధం చేసి మరింత కఠినంగా తప్పనిసరి చేయాలని ప్రభుత్వం గట్టిగా భావిస్తోంది. దీనివల్ల వాహనాల ఇంజిన్ల ఆయుష్షు పెరగడంతో పాటు ఇంధన నాణ్యతలో ఎటువంటి రాజీకితావుఉండదనినిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

## ఏపీలో జూనియర్ డాక్టర్ల సమ్మె విరమణ

ట్రై నెట్ న్యూస్25 ఆగస్టు 2026




ఆంధ్రప్రదేశ్లో జూనియర్ డాక్టర్లు చేపట్టిన సమ్మెకు ఎట్టకేలకు తెరపడింది. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించడంతో జూనియర్ డాక్టర్లు సమ్మెను విరమించి విధుల్లో చేరేందుకు నిర్ణయించారు. సమ్మె విరమణ విషయాన్ని ప్రభుత్వం హైకోర్టుకు కూడా అధికారికంగా తెలియజేసింది.జూనియర్ డాక్టర్ల సమ్మె కారణంగా గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనా ఆసుపత్రుల్లో వైద్య సేవలపై ప్రభావం పడింది. ముఖ్యంగా అత్యవసర సేవలు, సాధారణ వైద్య సేవలు, శస్త్రచికిత్సలు, రోగుల పరీక్షలు తదితర అంశాల్లో ఇబ్బందులు ఎదురయ్యాయి. అయితే వైద్యులు, ప్రభుత్వం మధ్య జరిగిన చర్చల అనంతరం సమస్య పరిష్కారానికి మార్గం సుగమమైంది.
ప్రభుత్వంతో చర్చలు సఫలంజూనియర్ డాక్టర్ల ప్రధాన డిమాండ్లలో స్టైపెండ్ పెంపు, వైద్య కళాశాలల్లో బోధనా సిబ్బంది నియామకాలకు సంబంధించిన నిబంధనలు, సీనియర్ వైద్యుల పదవీ విరమణ వయస్సు తదితర అంశాలు ఉన్నాయి. ఈ అంశాలపై ప్రభుత్వం జూనియర్ డాక్టర్ల ప్రతినిధులతో చర్చలు జరిపింది.
చర్చల సందర్భంగా ప్రభుత్వం వైద్యుల సమస్యలను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇవ్వడంతో జూనియర్ డాక్టర్లు సమ్మెను విరమించాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రభుత్వం ఇచ్చిన హామీలను పరిగణనలోకి తీసుకుని రోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విధుల్లోకి తిరిగి రావాలని జూనియర్ డాక్టర్ల సంఘం నిర్ణయించింది.

**హైకోర్టుకు సమాచారం**

జూనియర్ డాక్టర్ల సమ్మె కారణంగా అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టు గతంలో సూచించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పరిస్థితిని కోర్టుకు వివరించింది.
సమ్మె విరమణకు సంబంధించి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టుకు తెలియజేయడంతో ఈ అంశంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. సమ్మె ముగియడంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు మరింత సాధారణ స్థితికి చేరుకునే అవకాశం ఏర్పడింది.
రోగులకు ఊరటజూనియర్ డాక్టర్ల సమ్మె విరమణతో ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించే వేలాది మంది రోగులకు ఊరట లభించనుంది. ముఖ్యంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులపైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. వైద్యులు తిరిగి పూర్తి స్థాయిలో విధుల్లో చేరడంతో వైద్య సేవలు వేగవంతం కానున్నాయి.
సమ్మె కారణంగా వాయిదా పడిన కొన్ని వైద్య పరీక్షలు, చికిత్సలు, శస్త్రచికిత్సలు కూడా క్రమంగా సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉంది. అత్యవసర విభాగాల్లో వైద్యుల అందుబాటు మరింత మెరుగుపడనుంది.

**సమస్యలకు చర్చలే పరిష్కారం**

వైద్యుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం, వైద్య సంఘాల మధ్య చర్చలు కీలక పాత్ర పోషించాయి. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన జూనియర్ డాక్టర్లు, అదే సమయంలో రోగుల ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకుని సమ్మె విరమణకు ముందుకు రావడంఅభినందనీయమనిపలువురుఅభిప్రాయపడుతున్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, డిమాండ్లపై తీసుకునే తదుపరి చర్యలపై జూనియర్ డాక్టర్లు దృష్టి పెట్టనున్నారు. ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను నిర్ణీత సమయంలో అమలు చేస్తే భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా చూడవచ్చని వైద్య వర్గాలు భావిస్తున్నాయి.

**సాధారణ స్థితికి ప్రభుత్వ ఆసుపత్రులు**

జూనియర్ డాక్టర్ల సమ్మె విరమణతో ఆంధ్రప్రదేశ్లోని ప్రభుత్వ వైద్య కళాశాలలు, బోధనా ఆసుపత్రుల్లో పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకోనున్నాయి. వైద్యులు తిరిగి విధుల్లో చేరడంతో రోగులకు నిరంతరాయంగా వైద్య సేవలు అందే అవకాశం ఏర్పడింది.
జూనియర్ డాక్టర్ల న్యాయమైన సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత. అదే సమయంలో వైద్యులు కూడా ప్రజల ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలి.జూనియర్ డాక్టర్ల సమ్మె విరమణతో ప్రభుత్వం--వైద్యుల మధ్య చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చనే సందేశం వెలువడింది. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులపై ఆధారపడే లక్షలాది మంది ప్రజలకు ఈ పరిణామం ఎంతో ఊరటనిచ్చింది.

## మధిరను పచ్చటి వనంగా తీర్చిదిద్దడమే లక్ష్యం.. వన మహోత్సవంలో చైర్పర్సన్ సామినేని సుజాత.

ట్రై నెట్ న్యూస్25 ఆగస్టు 2026



మధిర : మన నేలను, గాలిని, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటాలని, దాన్ని కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా భావితరాలకు అందించే గొప్ప కానుకగా భావించాలని కోరారు.
మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆమె స్వయంగా పాల్గొని మున్సిపల్ కార్యాలయంలో మొక్కలు నాటి అనంతరం 4వార్డ్ లో మొక్కల పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ,చెట్లు మన ప్రాణవాయువుకు మూలాధారమని,పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు కనీసం ఒక మొక్కనైనా నాటి,దాన్ని కంటికి రెప్పలా సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర పట్టణాన్ని పచ్చటి హరిత వనంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మున్సిపాలిటీ పరిధిలో ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యధిక ప్రాధాన్యమిస్తోందని,నాటిన ప్రతి మొక్కను పరిరక్షించే బాధ్యతను స్థానిక ప్రజలను కలుపుకొని యంత్రాంగం ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. పచ్చదనం పెంపొందించడంలో మధిర పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలబెడతామని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రకృతిని ప్రేమిస్తూ, ప్రభుత్వ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములయ్యే ప్రతి పౌరుడికి ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సామ్యూల్ పాల్, వైస్ చైర్మన్ కోన ధని కుమార్, కౌన్సిలర్లు,అధికారులు, ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూసీ ప్రాజెక్టుపై సీఎం రేవంత్రెడ్డి సమీక్ష ఎఫ్టీఎల్, బఫర్ జోన్ భూములపై స్పష్టత ఇవ్వాలని ఆదేశాలు

ట్రై నెట్ న్యూస్25 ఆగస్టు 2026



హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలకమైన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్రెడ్డి మరోసారి సమీక్ష నిర్వహించారు. మూసీ నది ప్రక్షాళన, నదీ పరివాహక ప్రాంత అభివృద్ధి, భూముల సేకరణ, బాధితుల పునరావాసం, ఎఫ్టీఎల్ మరియు బఫర్ జోన్ పరిధిలోని భూములకు సంబంధించిన అంశాలపై అధికారులు సమగ్ర నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించినట్లు సమాచారం.
మూసీ నది అభివృద్ధి ప్రాజెక్టు కేవలం నదిని అందంగా తీర్చిదిద్దే కార్యక్రమం మాత్రమే కాకుండా, హైదరాబాద్ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని వరద నియంత్రణ, మురుగునీటి శుద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం వంటి అనేక అంశాలతో ముడిపడి ఉంది. ముఖ్యమంత్రి గతంలో కూడా మూసీ ప్రక్షాళన తన ప్రధాన లక్ష్యాల్లో ఒకటని స్పష్టం చేశారు.

**ఎఫ్టీఎల్, బఫర్ జోన్పై స్పష్టత అవసరం**

మూసీ ప్రాజెక్టులో అత్యంత సున్నితమైన అంశంగా ఎఫ్టీఎల్, బఫర్ జోన్ భూముల సమస్య ముందుకు వస్తోంది. ఏ భూమి నది పరిధిలోకి వస్తుంది? ఏ భూమి బఫర్ జోన్లో ఉంది? ఏ భూములు ప్రాజెక్టు అవసరాలకు మాత్రమే సేకరించాల్సి ఉంటుంది? ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు ఉన్న ప్రాంతాల పరిస్థితి ఏమిటి? అనే అంశాలపై ప్రజల్లో అనేక సందేహాలు ఉన్నాయి.
ఈ నేపథ్యంలో ప్రతి సర్వే నంబర్కు సంబంధించి భూమి స్థితిని స్పష్టంగా గుర్తించి, అధికారిక రికార్డుల ఆధారంగా ప్రజలకు సమాచారం అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ హద్దుల విషయంలో స్పష్టత లేకపోవడం వల్ల భూ యజమానులు, నివాసితుల్లో ఆందోళనలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.
తెలంగాణ ప్రభుత్వ ప్రకారం, మూసీతో పాటు నగరంలోని చెరువులు, నాలాల ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను గుర్తించి వాటిని రక్షించాల్సిన అవసరం ఉంది. గతంలో కూడా సీఎం అధికారులు నీటి వనరుల హద్దులను స్పష్టంగా గుర్తించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు.

**భూ యజమానులకు న్యాయం**

మూసీ అభివృద్ధి ప్రాజెక్టు కోసం భూములు అవసరమయ్యే ప్రాంతాల్లో భూ యజమానులకు న్యాయం చేయాలని ప్రభుత్వం ఇప్పటికే పలు సందర్భాల్లో పేర్కొంది. భూముల సేకరణ విషయంలో నగదు పరిహారం లేదా బదిలీ అభివృద్ధి హక్కుల వంటి ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నట్లు గత సమీక్షల్లో వెల్లడైంది.
ప్రాజెక్టు పేరుతో తమ ఇళ్లు, భూములు కోల్పోయే పరిస్థితి వస్తుందేమోనని ప్రజల్లో ఉన్న భయాందోళనలను తొలగించేందుకు ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. అర్హులైన బాధిత కుటుంబాలకు పునరావాసం, ప్రత్యామ్నాయ గృహాలు, తగిన పరిహారం వంటి అంశాలను స్పష్టంగా వివరించాలి.

**పేదల పునరావాసానికి ప్రాధాన్యం**

మూసీ నది పరివాహక ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్న కుటుంబాలు ఉన్నాయి. వీరిలో పేద, మధ్యతరగతి కుటుంబాలు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ప్రాజెక్టు కారణంగా నివాసాలు తొలగించాల్సి వస్తే వారి జీవనోపాధి దెబ్బతినకుండా పునరావాస చర్యలు చేపట్టాలని ప్రభుత్వం గతంలోనే అధికారులను ఆదేశించింది.మూసీ నది పరివాహక ప్రాంతంలో నివసించే అర్హులైన పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు లేదా ప్రత్యామ్నాయ పునరావాసం కల్పించే అంశంపై సీఎం గత సమీక్షల్లో దృష్టి పెట్టారు.

**ప్రాజెక్టు లక్ష్యం విస్తృతం**

మూసీ నదిని శుద్ధి చేయడం, మురుగునీరు నదిలో కలవకుండా చూడడం, వరద ముప్పును తగ్గించడం, నదీ తీరాన్ని అభివృద్ధి చేయడం, ప్రజలకు పార్కులు, నడక మార్గాలు, వినోద వసతులు కల్పించడం వంటి అనేక అంశాలు ప్రాజెక్టులో భాగంగా ఉన్నాయి.
మూసీ నది పునరుజ్జీవనంతో హైదరాబాద్కు కొత్త రూపు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. నది పరివాహకప్రాంతాన్నిపర్యావరణపరంగా పరిరక్షించడంతో పాటు నగరానికి అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని భావిస్తోంది.

**ప్రజలకు పూర్తి సమాచారం ఇవ్వాలి**

మూసీ ప్రాజెక్టు విషయంలో ప్రజల్లో ఉన్న ప్రధాన డిమాండ్ ఒక్కటే---ఏ భూమి ఎక్కడ ఉంది అనే విషయంపై అధికారికంగా స్పష్టత ఇవ్వాలి.
ఎఫ్టీఎల్ పరిధి, బఫర్ జోన్ పరిధి, ప్రాజెక్టు అవసరాల కోసం సేకరించే భూమి, ప్రభుత్వ భూమి, ప్రైవేట్ భూమి తదితర అంశాలను సర్వే నంబర్ల వారీగా ప్రకటిస్తే అనేక అపోహలకు తెరపడుతుంది. భూములపై స్పష్టమైన మ్యాపులు, అధికారిక రికార్డులు ప్రజలకు అందుబాటులో ఉంచడం ద్వారా పారదర్శకత పెరుగుతుంది.

**అభివృద్ధితో పాటు ప్రజల ప్రయోజనాలు**

మూసీ ప్రాజెక్టు విజయవంతం కావాలంటే ప్రభుత్వం ఒకవైపు నది ప్రక్షాళన, పర్యావరణ పరిరక్షణ, వరద నియంత్రణకు ప్రాధాన్యం ఇస్తూనే మరోవైపు ప్రజల ఆస్తులు, జీవనోపాధి, పునరావాసం వంటి అంశాలను కూడా సమానంగా పరిగణనలోకి తీసుకోవాలి.
ప్రాజెక్టు వల్ల హైదరాబాద్కు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలగాలని, అదే సమయంలో తరతరాలుగా మూసీ పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు అన్యాయం జరగకూడదన్నది ప్రజల ఆకాంక్ష.
ఎఫ్టీఎల్, బఫర్ జోన్ భూములపై పూర్తి స్థాయి అధికారిక స్పష్టత, పారదర్శక భూ సర్వే, బాధితులకు న్యాయమైన పరిహారం--పునరావాసం, పర్యావరణ పరిరక్షణ---ఈ నాలుగు అంశాలను సమన్వయం చేస్తూ మూసీ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తే హైదరాబాద్ అభివృద్ధికి ఇది ఒక మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది.

## అసాధ్యం



విశ్వం తన నియమాన్ని ఎప్పుడూ మార్చుకోదు,నీ ఆక్రందనల కోసం తన గమనాన్ని ఆపదు,
నీ కన్నీళ్లను చూసి కాలం వెనక్కి తిరగదు,నీ కోరికల కోసం విధి తన రాతను చెరపదు,అందుకే అసాధ్యం అనిపించేది నీ భయమే,
అసాధ్యం కాదని నిరూపించేది నీ ప్రయత్నమే.నిన్ను నువ్వు చిన్నచూపు చూసిన క్షణమే ఓటమి,
నీపై నమ్మకం ఉంచిన క్షణమే విజయానికి తొలి అడుగు,పడిపోయిన ప్రతిసారీ నేల నిన్ను ఆపదు,లేచి నిలబడటానికి ఒక అవకాశం మాత్రమే ఇస్తుంది,కన్నీటి ప్రతి బొట్టు ఒక కథను చెబుతుంది,కష్టాల ప్రతి గాయం ఒక పాఠాన్ని నేర్పుతుంది.నువ్వు గొప్పవాడినని గర్వపడకు,
నువ్వు ఓడిపోయావని కుంగిపోకు,ఈ కాలచక్రంలో ఏదీ శాశ్వతం కాదు,ఈ ప్రపంచంలో ఎవరి స్థానం శాశ్వతం కాదు,
నేడు శిఖరంపై ఉన్నవాడు రేపు నేలపై ఉండవచ్చు,నేడు నేలపై ఉన్నవాడు రేపు శిఖరాన్ని చేరవచ్చు.నీ అసంతృప్తి కూడా ఒకరోజు జ్ఞాపకమే,
నీ అహంకారం కూడా ఒకరోజు మట్టిలో కలిసిపోతుంది,నీ పేరు కూడా కాలం పుటల్లో మసకబారుతుంది,కానీ నీ మంచితనం మాత్రం ఎవరో ఒకరి గుండెలో మిగులుతుంది,
అందుకే జీవితాన్ని గెలవాలని కాదు,జీవితానికి ఒక అర్థం ఇవ్వాలని ప్రయత్నించు.విశ్వం తన గమనంలో సాగుతూనే ఉంటుంది,కాలం తన చక్రాన్ని తిప్పుతూనే ఉంటుంది,
మనిషి మాత్రం తన అడుగులను మార్చుకోవాలి,అసాధ్యం అనుకున్న దారిలోనే ధైర్యంగా నడవాలి,ఎందుకంటే నీ పరిమితులను నిర్ణయించేది ప్రపంచం కాదు,
నీ ప్రయత్నానికి నువ్వే వేసుకున్న హద్దులు మాత్రమే!
రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.చరవాణి : 9866179385

## జీవో 97 ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్.. విద్యార్థి నేతల అరెస్ట్



ట్రై నెట్ న్యూస్၊ 25 ,ఆగస్టు 2026

. ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.

జీవో 97ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ సంఘం గట్టిగా డిమాండ్ చేస్తోంది.

పోలీసుల అరెస్ట్: ఇందిరా పార్క్ వద్ద నిరసనకు పోలీసులు అనుమతి నిరాకరించి, ఆందోళన చేస్తున్న విద్యార్థి నేతలను అదుపులోకి తీసుకున్నారు.

ఇతర డిమాండ్లు: లెటరల్ ఎంట్రీ, ఈసెట్, ఫీజులు మరియు ఉద్యోగ అవకాశాలపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని కోరారు. ఒకవేళ జీవో 97ను ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## వచ్చే నెల 7 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు: కీలక నిర్ణయాలు

ట్రై నెట్ న్యూస్၊ 25 ,ఆగస్టు 2026



తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ సమావేశాల నిర్వహణకు రంగం సిద్ధమైంది. వచ్చే నెల 7వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు అధికారిక వర్గాల ద్వారా స్పష్టమైంది.

సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష: సోమవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు మరియు అందుబాటులో ఉన్న ఎమ్మెల్యేలతో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.

ఈ భేటీలోనే అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై తుది నిర్ణయం తీసుకున్నారు.

బీఏసీ సమావేశం: అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగాలనే దానిపై బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ) సమావేశంలో పూర్తి స్పష్టత రానుంది.

రాజకీయ పరిణామాలు మరియు మంత్రుల వ్యాఖ్యలు: ఈ సమావేశంలో ప్రస్తుత తాజా రాజకీయ పరిస్థితులపై కూడా సీఎం చర్చించారు. ముఖ్యంగా కొండా సురేఖ అంశంపై ఇకపై ఎవరూ ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

## పోక్సో కేసుల్లో శిక్షలు.. 36 కోర్టుల్లో వేగంగా విచారణ

ట్రై నెట్ న్యూస్၊ 25 ,ఆగస్టు 2026



మైనర్లపై జరిగే లైంగిక దాడి కేసుల్లో పోలీసులు అత్యంత పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. బాధితుల వాంగ్మూలం, డీఎన్ఏ, డిజిటల్ మరియు సైంటిఫిక్ ఆధారాలను పకడ్బందీగా సేకరిస్తూ నేర నిరూపణ చేస్తున్నారు. రాష్ట్రంలోని 36 పోక్సో స్పెషల్ కోర్టులలో ఈ కేసులకు సంబంధించి విచారణ ప్రక్రియ అత్యంత వేగంగా కొనసాగుతోంది.

త్వరిత గతిన న్యాయం: ఏడాదిలోపు పూర్తిస్థాయిలో న్యాయ విచారణ పూర్తి చేసి, తప్పు చేసిన దోషులకు కఠినమైన శిక్షలు పడేలా న్యాయస్థానాలు చర్యలు తీసుకుంటున్నాయి.

గతేడాదితో పోలిస్తే రాష్ట్రంలో పోక్సో కేసుల్లో కన్విక్షన్ రేటు గణనీయంగా పెరిగిందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా లక్షలాది పోక్సో కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, మన రాష్ట్రంలో మాత్రం కోర్టులు వేగంగా విచారణ జరుపుతుండటం గమనార్హం.

## పరువు కోసం.. కూతురును ప్రియుడితో చంపించిన తండ్రి!

ట్రై నెట్ న్యూస్၊ 25 ,ఆగస్టు 2026



హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో కారులో మహిళ మృతదేహం లభ్యమైన సంచలన కేసుకు సంబంధించి పోలీసులు విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి.

పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన మానస అనే మహిళ హత్య ఉదంతంలో కీలక ట్విస్ట్ చోటుచేసుకుంది.

**పోలీసుల విచారణలో వెల్లడైన నిజాలు:**

హత్య చేసిన ప్రియుడు: మానసను ఆమె ప్రియుడు వినోద్‌కుమార్ హత్య చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది.

తండ్రి కుట్ర: అయితే, ఈ హత్య కేవలం ప్రియుడు మాత్రమే కాకుండా, మానస తండ్రి రాజేశం ఇచ్చిన ఆదేశాల మేరకే జరిగిందని వినోద్ విచారణలో అంగీకరించినట్లు సమాచారం.

నేపథ్యం: ఇదివరకే రెండుసార్లు వివాహం జరిగి విడాకులు తీసుకున్న మానస, ఆ తర్వాత వినోద్‌తో ప్రేమలో పడింది. తనను పెళ్లి చేసుకోవాలని కోరగా, పరువు ప్రతిష్టలకు భంగం కలుగుతుందనే దుర్విచారంతో తండ్రి రాజేశం ఈ దారుణానికి పథకం వేసినట్లు తెలుస్తోంది. పోలీసులు ఈ ఘటనపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

## ఘట్‌కేసర్‌లో బైకులను ఢీకొట్టిన కారు:రుగురు యువకులకు తీవ్ర గాయాలు




ట్రై నెట్ న్యూస్၊ 25 ,ఆగస్టు 2026

మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ ప్రాంతంలో ఓ కారు సృష్టించిన భీభత్సం తీవ్ర కలకలం రేపింది. మద్యం మత్తులో ఉన్నట్లు భావిస్తున్న కారు డ్రైవర్, స్థానిక విజ్ఞాన కాలేజ్ సమీపంలో రోడ్డుపై వెళ్తున్న ద్విచక్ర వాహనాలను అత్యంత బలంగా ఢీకొట్టాడు.

ఘటన వివరాలు మరియు క్షతగాత్రుల పరిస్థితి:

గాయపడిన వారు: ఈ ప్రమాదంలో ఆరుగురు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి.

చికిత్స: ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి, బాధితులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

ప్రస్తుతం గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు సమాచారం అందుతోంది. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగిందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కొండగట్టు ప్రసిద్ధ అంజనేయ స్వామి ఆలయ విశేషాలు

ట్రై నెట్ న్యూస్၊ 25 ,ఆగస్టు 2026




తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో వెలసిన చారిత్రక, ఆధ్యాత్మిక దివ్యక్షేత్రం కొండగట్టు అంజనేయ స్వామి ఆలయం. రాష్ట్రంలో ఉన్న అత్యంత ప్రముఖ హనుమాన్ క్షేత్రాలలో ఇది అగ్రగామిగా నిలుస్తోంది. ఎటు చూసినా పచ్చని కొండలు, ప్రకృతి రమణీయత మధ్య ఈ ఆలయం కొలువుదీరి ఉండటంతో ఇక్కడ భక్తులకు ప్రత్యేకమైన మరియు ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణం లభిస్తుంది.

భక్తుల విశేష తాకిడి:

భక్తుల రాక: కేవలం తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా, ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర పొరుగు ప్రాంతాల నుంచి కూడా నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి తరలివస్తుంటారు.

ప్రత్యేక పర్వదినాలు: ముఖ్యంగా హనుమాన్ జయంతి మరియు ఇతర పవిత్ర మాసాలలో ఈ ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటే కష్టాలు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. తెలుగు రాష్ట్రాలలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో కొండగట్టు ప్రముఖ స్థానాన్ని కలిగి ఉంది.


## అక్రమ వలసదారులపై ఉక్కుపాదం: నిఘా పెంచాలని పోలీసు చీఫ్‌లను ఆదేశించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా

ట్రై నెట్ న్యూస్၊ 25 ,ఆగస్టు 2026

దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అత్యున్నత స్థాయి కేంద్ర కేబినెట్ సమావేశంలో జాతీయ భద్రతకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చ జరిగింది. ముఖ్యంగా దేశ సరిహద్దుల గుండా మరియు వివిధ మార్గాల ద్వారా ప్రవేశిస్తున్న అక్రమ వలసదారుల వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం అత్యంత గట్టి నిర్ణయం తీసుకుంది. దేశ సమైక్యతకు, భద్రతకు ముప్పుగా పరిణమిస్తున్న ఈ అంశంపై పూర్తి స్థాయి దృష్టి సారించాలని సర్కారు నిర్ణయించింది.

**రాష్ట్రాల పోలీసు చీఫ్‌లకు కీలక ఆదేశాలు:**

కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాల నేపథ్యంలో, దేశంలోని ఆయా రాష్ట్రాల పోలీసు



ప్రధానాధికారులకు (పోలీస్ చీఫ్‌లకు) కేంద్ర హోం మంత్రి అమిత్ షా అత్యంత స్పష్టమైన, కఠినమైన ఆదేశాలు జారీ చేశారు.

నిఘా ముమ్మరం: దేశంలోని ప్రతి రాష్ట్రంలోనూ అక్రమ వలసదారుల కదలికలు, అసాధారణ కార్యకలాపాలపై ఇంటెలిజెన్స్ మరియు స్థానిక నిఘా వర్గాలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

గుర్తింపు మరియు చర్యలు: క్షేత్రస్థాయిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి, చట్టవిరుద్ధంగా నివసిస్తున్న అక్రమ వలసదారులను ఏరివేయాలని, వారిపై చట్టపరంగాఅత్యంతకఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దేశ భద్రత విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో వికటించిన అల్పాహారం: 13 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్.. ఆసుపత్రికి తరలింపు

ట్రై నెట్ న్యూస్၊ 25 ,ఆగస్టు 2026

వివరాల్లోకి వెళ్తే...ఖమ్మం జిల్లా వేంసూరు మండలం మర్లపాడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఉదయం పాఠశాలలో అందించిన అల్పాహారం తిన్న కొద్దిసేపటికే 13 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. తిన్న ఆహారం వికటించి (ఫుడ్ పాయిజనింగ్) విద్యార్థులు అకస్మాత్తుగా తీవ్ర కడుపునొప్పి, వాంతులతో బాధపడ్డారు.

సత్వర వైద్య సేవలు ఆసుపత్రికి తరలింపు విద్యార్థులు అస్వస్థతకు గురవ్వడాన్ని గమనించిన పాఠశాల సిబ్బంది వెంటనే స్పందించి, బాధితులను చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు విద్యార్థులకు అత్యవసర చికిత్స అందించారు. విద్యార్థుల పరిస్థితిని వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ప్రస్తుతం వారి ఆరోగ్యం స్థిరంగా ఉందని వైద్యవర్గాలు తెలిపాయి. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు ఆందోళనతో ఆసుపత్రికి చేరుకున్నారు.

వరుస ఘటనలు అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహంరాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల కళాశాలలు మరియు వసతి గృహాల్లో తరచూ ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూస్తుండటంపై విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. నాణ్యత లేని దినుసులు వాడటం, వంట గదుల్లో పరిశుభ్రత పాటించకపోవడం మరియు సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించడమే ఇటువంటి ప్రమాదాలకు ప్రధాన కారణమని ఆరోపిస్తున్నారు.

విచారణకు డిమాండ్పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించడంలో అలసత్వం



వహించిన బాధ్యులపై, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలల్లో ఆహార నాణ్యతా ప్రమాణాలను నిరంతరం తనిఖీ చేయాలని కోరుతున్నారు.

## అశ్వారావుపేట గడ్డ.. తాటి అడ్డా.

**-అశ్వారావుపేటలో తాటి 3.0 మెరుపు..!**
**-మాజీ ట్రైకార్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు రాక కోసం నియోజకవర్గం ఆతృత**
**-బీఆర్ఎస్ పార్టీకి అండదండగా దూసుకుపోతున్న తాట**
**- రానున్న ఎన్నికల్లో గెలుపు ఖాయమంటున్న ప్రజలు**

ట్రై నెట్ న్యూస్၊ 25 ,ఆగస్టు 2026




అశ్వారావుపేట నియోజకవర్గంలో మళ్లీ తాటి హవా మొదలైంది. మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ బలంతో దూసుకుపోతున్నారు. "తాటి 3.0" అనే మెరుపు నినాదంతో ప్రజల్లో మమేకమై తిరుగుతున్న తీరు నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది.

**తాటి లాంటి నాయకుడే కావాలి..!**

నియోజకవర్గంలోని తాటిలాంటి సమస్యల పట్ల వేగవంతమైన స్పందనతో, పరిష్కారానికి ప్రయత్నించే నాయకుడు తాటి వెంకటేశ్వర్లు లాంటి వారే కావాలని ప్రజలు కోరుకుంటున్నారనే చర్చ జోరుగా సాగుతోంది. నియోజకవర్గమంతా "తాటి.. తాటి.. తాటినే ఎమ్మెల్యేగా రావాలి" అనే నినాదాలు మారుమోగుతున్నాయి.

**అధికార పార్టీలో లేని అండ తాటి దగ్గర ఉందనే టాక్..!**

తాటి వెంకటేశ్వర్లు కార్యకర్తలకు, పార్టీ నాయకులకు అందించే అండదండలు నేడు అధికార పార్టీలో కూడా లేవనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సొంత పార్టీ అధికారంలో ఉన్నా, కార్యకర్తలకు అండగా నిలిచే నాయకుడు లేడని, అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం "తాటి లాంటి వేగవంతమైన నాయకుడు లేడు" అని బహిరంగంగానే అంటున్నారని సమాచారం.

**తాటి హయాంలోనే అభివృద్ధి, అండదండలు..!**

నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, కార్యకర్తలకు అండదండలు అన్నీ తాటి వెంకటేశ్వర్లు హయాంలో జరిగినట్లుగా ఏ ఒక్కరి హయాంలోనూ జరగలేదనే చర్చ ప్రజల్లో బలంగా నడుస్తోంది. ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే స్పందించే తత్వం, కార్యకర్తలకు ఫోన్ అందుబాటులో ఉండే నాయకుడిగా తాటికి ప్రత్యేక గుర్తింపు ఉంది.

**రానున్న ఎన్నికల్లో తాటి గెలుపు ఖాయం..!**

బీఆర్ఎస్ పార్టీకి అండదండగా నిలుస్తూ, నియోజకవర్గమంతా విస్తృతంగా పర్యటిస్తున్న మాజీ ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమనే చర్చ ప్రజల మధ్య బలంగా నడుస్తోంది. తాటి 3.0 తో మరింత వేగంగా, మరింత అభివృద్ధితో నియోజకవర్గం దూసుకుపోతుందని ప్రజలు, కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## డా. కామినేని శ్రీనివాస్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ట్రై నెట్ న్యూస్၊ 25 ,ఆగస్టు 2026

వరహాపట్నం (కైకలూరు): వైద్య ఖర్చుల నిమిత్తం ఆపదలో ఉన్న పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో మేలు చేస్తుందని, బాధితులు ధైర్యంగా ఉండాలని శాసనసభ్యులు, గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు.

వరహాపట్నంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, వివిధ తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 12 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మొత్తం రూ. 7,07,189/- విలువైన చెక్కులను ఆయన లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.

లబ్ధిదారులు మరియు మంజూరైన ఆర్థిక సహాయం వివరాలు:

లబ్ధిదారుని పేరు గ్రామం మంజూరైన మొత్తం (రూ.)దిందుకూరి సూరపరాజుతాడినాడ1,62,000/-



పన్నాస జగన్నాధం ఆలపాడు 1,28,866/-
బాదం సాయి గీతిక కైకలూరు 67,255/-
మామిడిశెట్టి సుశీల కాంతం కోరుకొల్లు 50,534/-వైకుంఠపు మణికంఠ కైకలూరు 46,161/-కత్తి శ్రీను (ప్రెసిడెంట్ అక్కారావు చేతుల మీదుగా) సింగనపూడి44,024/-
నిలాపు కనకరాజు కైకలూరు 43,727/-
వాడరేవుల తాతారావుఆటపాక 41,740/-
ఘంటసాల సీత కొవ్వాడలంక37,378/-
పిన్నింటి నాగ సత్యనారాయణ వాడవల్లి 31,084/-ఖమ్మం కల్పనఉనికిలి 28,500/-
ఆకేటి నాగ నరసమ్మ కానుకొల్లు 25,920/-
మొత్తం (12 మంది లబ్ధిదారులు)-7,07,189/-

ఈ పంపిణీ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

## అంగీకరించిన హామీల అమలుకు మధిర ఆర్టీసీ డిపోలో నిరాహార దీక్ష.

ట్రై నెట్ న్యూస్၊ 25 ,ఆగస్టు 2026

మధిర 25.08.26 స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ మధిర ఆధ్వర్యంలో ఏప్రిల్ 22, 23, 24 తేదీల్లో మూడు రోజుల సమ్మె విరమించే సమయంలో ఈడీ కమిటీ వద్ద యూనియన్ నాయకులతో అంగీకరించిన అంశాలను అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మధిర డిపోలో ఒక రోజు నిరాహార దీక్ష నిర్వహించారు.

డిమాండ్లుఅన్ని రకాల అలవెన్సులను 80 శాతం పెంచాలి.బ్రెడ్ విన్నర్ ఉద్యోగులను రిపోర్ట్ చేసిన రోజునే రెగ్యులర్ చేయాలి.శాస్త్రీయమైన రూట్ సర్వే నిర్వహించి 141 టైమింగ్ తయారు చేయాలి.

డిపో, రీజియన్ యూనియన్లతో చర్చించి పెంచిన పనిభారాన్ని తగ్గించాలి.పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులను ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా పెంచాలి.క్లరికల్ పోస్టులను పరీక్షలో ఉత్తీర్ణులైన వారితో తక్షణమే భర్తీ చేయాలి.

రిటైర్ అయిన ఉద్యోగులకు 2017 వేతన సవరణ బకాయిలు చెల్లించి, 2021 వేతన సవరణను వర్తింపజేయాలి.ఖాళీగా ఉన్న కండక్టర్, డ్రైవర్ పోస్టులను భర్తీ చేయాలి.

మధిర డిపోలో పెంచిన పనిభారాన్ని తగ్గించాలి.

మోటారు వాహనాల చట్టం 2019 సెక్షన్ 178(2) ప్రకారం టికెట్ తీసుకునే పూర్తి బాధ్యత ప్రయాణికులదే చేయాలి. కండక్టర్, డ్రైవర్లకు పూర్తి ఉద్యోగ భద్రత



కల్పించాలి.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



## ఆకట్టుకున్న.. ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ వినోదాల విందు...




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, ఆగస్టు 25 :**
తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో (ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ హైదరాబాద్) ఆధ్వర్యంలో "వినో దాల విందు శీర్షికన రవీంద్రభారతిలో నిర్వహించిన కామెడీ షో ఆకట్టుకుంది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ హాస్య నటుడు, ఎం.వి సుబ్రహ్మ ణ్యం, కళాకారులు ఎం.వి రమణ, ఎల్ఎస్ఆర్ మూర్తి, కె.కోటేశ్వర రావు, మోహన్ కృష్ణ, శారద, జి. వి.లక్ష్మి, కామెడీ స్కిట్స్ లు చం దా, మతిమరుపు, ఉత్తరం, విడా కులు, పని మనిషి, కొలంబస్, ఆర్టీసీ బస్సు, డాక్టర్ స్కిట్, ఆధార్ కార్డు తదితర స్కిట్స్ ప్రదర్శించి నవ్వులు పూయించారు. ఈ సంద ర్భంగా ముందుగా ప్రజ్ఞ, శ్రీశారద కూచిపూడి డాన్స్ అకాడమీ చిన్నారులు గానవి, శ్రీవిద్యా, సాంబావి, అబ్బుల్ పఖి, ప్రీతీ శాస్త్రీయ నాట్య ప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శించి అలరించారు. హరి, రాధారాణి పలు గీతాలను మధురంగా



గానం చేశారు. అనంతరం జరిగిన సభ కార్యక్ర మానికి భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, డీడీ యా దగిరి హెచ్ఒడి కె.కామేశ్వరి, ప్రోగ్రాం ఎగ్జి క్యూటివ్ డిడి యాదగిరి చింతా సూర్య నారాయణల చేతుల మీదుగా కళాకారు లకు మెమొంటో, బహుమతులు అంద జేసి, అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో పలువురు ప్ర ముఖులు, కళా కారులు తదితరులు పాల్గొన్నారు.

## రసరమ్యంగా భావికా రెడ్డి భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన











**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 25:**
ఉత్తరా సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో కుమారి కె. ఆర్. భావికా రెడ్డి భరతనాట్య అరంగేట్రం ప్రదర్శన ఆదివారం రాత్రి రవీంద్రభారతి లో రసరమ్యంగా ప్రదర్శించారు. 'అభినయ కళారత్న' గురు గీతా గణేశన్ శిష్యురాలు కుమారి కె. ఆర్. భావికారెడ్డి ఏడేళ్ల వయసులో భరతనాట్య శిక్షణను ప్రారంభించి, పదేళ్లుగాశాస్త్రీయనృత్యంలోశిక్షణ పొందుతున్నారు. అరంగేట్రంలో సంప్రదాయ భరతనాట్య మార్గాన్ని అనుసరిస్తూ నృత్తం, అభినయం, భక్తి భావాల సమ్మేళనంతో విభిన్న నృత్యాంశాలను అద్భుతంగా ప్రదర్శించారు. కార్యక్రమంలోభాగంగా పుష్పాంజలి, గణపతిని స్తుతించే మడగజ ముఖనే, ప్రధాన అంశంగా తమిళ పదవర్ణం "మోహమాయినేన్" ప్రదర్శించింది. అనంతరం రామాయణంలోని పలు ఘట్టాలను ఆవిష్కరించే "రాజీవ నేత్రాయ", శ్రీకృష్ణుడు, రాధ, గోపికల హోలీ వేడుకలను వర్ణించే మరాఠీ కృతి "ఆజ్ గోకుల", కన్నడ జావళి "సాకో నిన్న స్నేహ"లను భావికా ప్రదర్శించారు.

ఉత్సాహభరితమైన తిల్లానాతో నృత్య ప్రదర్శన ముగిసిశీది. సంస్కృతం, తమిళం, మలయాళం, మరాఠీ, కన్నడ భాషలకు చెందిన కృతులతో రూపొందించిన ఈ ప్రదర్శన భరతనాట్యంలోని



నృత్త వైభవం, అభినయ సౌందర్యం, భక్తి భావనతో పాటు భారతీయ సంగీత--సాహిత్య వైవిధ్యాన్ని ప్రతిబింబించింది. కార్యక్రమానికి గురు శ్రీమతి గీతా గణేశన్ నట్టువాంగం, గాత్ర సహకారం అందించగా, కె. రాజగోపాల చారి మృదంగం, ఆర్. దినకర్ వయోలిన్, జె. దత్తాత్రేయ వేణువు, ఆర్. శ్రీకాంత్ తబలాపై సంగీత సహకారం అందించారు.

## శ్రీ త్యాగరాయగానసభ లో మినీ హాల్స్ జరిగిన సంగీత విభావరిలు













హైదరాబాద్, చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్టు 25













## ఆకట్టుకున్న దక్షిణ భారత నృత్యోత్సవం














**చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 25**
కర్ణాటకకు చెందిన ప్రసిద్ధ 'కల్పశ్రీ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ సెంటర్ ట్రస్ట్' తమ 37వ వార్షికోత్సవ వేడుకలు చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికలో ఘనంగా నిర్వహించారు.
నృత్యోత్సవంలో దక్షిణ భారత దేశానికి చెందిన ప్రముఖ నృత్య కళాకారులు పాల్గొని తమ అద్భుతమైన ప్రదర్శనలతో ప్రేక్షకులనుఅలరించారు. సాంప్రదాయకళలను ప్రోత్సహించడం, తరతరాల నాట్య ప్రాశస్త్యాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే లక్ష్యంగా ఉత్సవాన్ని నిర్వహించడం అభినందనీయమని ప్రముఖ నాట్య గురువు వసుమర్తి శేషబాబు తెలిపారు.




అనంతరం కళాకారులను అభినందించి సత్కరించారు


## రవీంద్రభారతిలో వైభవంగా 'సృజనోత్సవ్-2026' ముగింపు సభ











**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్ ఆగస్ట్ 25**
స్వర మహతి కళా పరిషత్, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కళలు, సంస్కృతి పోటీలు 'సృజనోత్సవ్-2026' ముగింపు సభ రవీంద్రభారతిలో నిర్వహించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాలలో నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పోటీలలో అనేక మంది కళాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు అవార్డులను ప్రధానం చేశారు.
అనంతరం కళాకారుల ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి

Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136